Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు The people's Verdict తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను • బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు

8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 292 | హైదరాబాద్ | శనివారం 05 సెప్టెంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

# కొండా కొత్త జెండా!

## బీసీ నినాదంతో ముందుకు..

## వారికి రాజకీయ ప్రాతినిధ్యమే ప్రధాన అజెండా

### అన్ని పార్టీల్లోని బీసీ అసంతృప్తులకు కలుపుకునే అవకాశం?

### తెలంగాణ రాజకీయాల్లో జోరుగా చర్చ

కొండా సురేఖ తెలంగాణ మంత్రివర్గం నుంచి బర్తరఫ్ అయ్యారు. ఉత్తర తెలంగాణలో మంచి పేరున్న కొండ దంపతులు ఇప్పటికైతే కాంగ్రెస్‌లోనే ఉంటామని చెబుతున్నా.. వారి రాజకీయ భవిష్యత్‌పై విస్తృత చర్చ జరుగుతోంది. సుదీర్ఘ రాజకీయ అనుభవం, ప్రజల్లో గుర్తింపు, బలమైన అనుచంˆగణం ఉన్న నేపథ్యంలో వారు స్వతంత్ర రాజకీయ వేదికపై ఆలోచిస్తున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది.



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

ప్రస్తు తం రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గాల రాజకీయ ప్రాతినిధ్యం, హక్కులు, ఆత్మగౌరవం వంటి అంశాలను కేంద్రంగా చేసుకుని ఒక విస్తృత రాజకీయ వేదిక అవసరమనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొండా దంపతుల రాజకీయ దిశపై వారి మద్దతుదారులు, శ్రేయోభిలాషుల మధ్య సమాలోచనలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే కొత్త పార్టీ ఏర్పాటు లేదా ప్రత్యేక రాజకీయ వేదికపై కొండా దంపతుల నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో ఈ అంశాన్ని ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో జరుగుతున్న చర్చగానే పరిగణించాల్సి ఉంటుంది.

**బీసీల ఏకీకరణే ప్రధాన అజెండా?**

రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గాలు గణనీయమైన సంఖ్యలో ఉన్నప్పటికీ, రాజకీయ ప్రాతినిధ్యం విషయంలో మరింత భాగస్వామ్యం అవసరమనే డిమాండ్ చాలాకాలంగా ఉంది. వివిధ బీసీ వర్గాలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, వారి రాజకీయ ఆకాంక్షలకు గొంతుకగా నిలవాలనే ప్రయత్నం జరిగితే అది కొత్త రాజకీయ చర్చకు దారితీయవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. దాదాపు నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న ప్రజా సంబంధాలు కొండా దంపతులకు ప్రధాన బలంగా ఉన్నాయని వారి మద్దతుదారులు చెబుతున్నారు. ప్రధాన రాజకీయ పార్టీల్లో టికెట్ల కోసం పోటీ, స్థానిక నాయకత్వ విభేదాలు, రాజకీయ ప్రాధాన్యంపై అసంతృప్తి సహజంగానే కనిపిస్తుంటుంది. భవిష్యత్తులో కొత్త

-2వ పేజీలో

# బీసీలంటే అలుసా?

## కొండా సురేఖ బర్తరఫ్ సరికాదు

### బీసీలు దూరం అవుతారు

### జేడీ(ఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయినేని మహేష్

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)



మంత్రివర్గం నుంచి బీసీ నాయకురాలు కొండా సురేఖను తప్పించడాన్ని జనతాదళ్ (సెక్యూలర్) పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయినేని మహేష్ తీవ్రంగా ఆక్షేపించారు. సీఎం రేవంత్‌రెడ్డికి బీసీలంటే అలుసని.. వారి ఓట్లతో గెలిచి వారికే ప్రాతినిధ్యం లేకుండా చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో బీసీలకు ఒక న్యా యం.. అగ్రకులాలకు మరో న్యాయం అమలవుతుందని ఆరోపించారు. చేయని తప్పుకు కక్షకట్టి కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. కొండా సురేఖను పదవి నుంచి తొలగించేందుకు సరైన కారణం కూడా లేదన్నారు. ఆమె కూమార్తె చేసిన వ్యాఖ్యలకు ఆమెను ఎలా బాధ్యులను చేస్తారని ప్రశ్నించారు. ఒకవేళ అలాచేస్తే.. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సీఎం రేవంత్‌పై, ప్రభుత్వానికి వ్యతిరేకంగా చాలాసార్లు మాట్లాడారని, కొండా సుస్మిత కంటే గట్టి స్వరం వినిపిస్తున్నారని.. దీనిని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఖండించలేదని

-2వ పేజీలో



# పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో బీజేపీ చీఫ్?

## 'ఉమ్మడి హైదరాబాద్‌రంగారెడ్డి మహబూబ్‌నగర్' బీజేపీకే అనుకూలమంటూ నివేదిక

- దీంతో రాష్ట్ర అధ్యక్షుడి వైపే జాతీయ నాయకత్వం మొగ్గు
- ఇప్పటికైతే రేసులో లేను... నాయకత్వం ఆదేశిస్తే శిరసా వహిస్తానంటున్న రాంచందర్‌రావు

హైదరాబాద్, సెప్టెంబరు 05 (ప్రజాతీర్పు)

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు పోటీ చేయనున్నారా? ఈ ప్రశ్నకు పార్టీ వర్గాల నుంచి అవుననే సమాధానం వస్తోంది. వచ్చే ఏడాది మొదట్లో ఉమ్మడి హైదరాబాద్‌రంగారెడ్డిమహబూబ్‌నగర్, ఉమ్మడి వరంగల్‌నల్లగొండఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ రెండు స్థానాలకు బీజేపీ జాతీయ ,రాష్ట్ర నాయకత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న విషయం తెలిసిందే. సెప్టెంబర్ నెలలోనే కేంద్రం ఎన్నికల సంఘం నుంచి ఓటరు

-2వ పేజీలో



# గాల్లో ఉండగానే 'హైడ్రాలిక్' విఫలం

## ఎయిరిండియా విమానంలో భారీ కుదుపులపై ఏఏఐబీ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 05 (ప్రజాతీర్పు)

థాయ్‌లాండ్‌లోని ఫుకెట్ నుంచి ఢిల్లీకి వస్తూ గాల్లో భారీ కుదుపులకు లోనైన ఎయిరిండియా విమానంలో ఉన్న మూడు హైడ్రాలిక్ వ్యవస్థలు విఫలమైనట్లు ఎయిర్‌క్రాఫ్ట్ ఆక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బోర్డ్ (ఏఏఐబీ) ప్రకటించింది. సుమారు 145 మందితో 36,000 అడుగుల ఎత్తులో ప్రయాణిస్తూండగా ఈ ఎయిర్‌బస్ విమానంలోని హైడ్రాలిక్ వ్యవస్థలు విఫలమయ్యాయని, దీంతో ఆటోపైలట్‌తో అనుసంధానం లేకుండా పోవడమే కాకుండా.. అకస్మాత్తుగా విమానం కిందకు జారిపోవడం మొదలైన విషయం తెలిసిందే. ఆగస్టు నాలుగవ తేదీన జరిగిన ఈ ఘటనలో దాదాపు 24 మంది గాయపడ్డారు. ఆ తరువాత విమానం ఢిల్లీలో సురక్షితంగానే ల్యాండైనా మాదకద్రవ్య పరీక్షల్లో

-2వ పేజీలో

# ఎవరా ముగ్గురు?

## మంత్రివర్గంలో చోటు దక్కేదెవరికి?

### విస్తరణకు ముహూర్తం ఫిక్స్

### కొండా స్థానం భర్తీ చేసేదెవరు?

### బీసీ ఎమ్మెల్యేల్లో కొత్త ఆశలు

### ప్రయత్నాలు చేసుకుంటున్న ఆశావహులు

(ప్రజాతీర్పు ప్రతినిధి, రంగారెడ్డి జిల్లా)




కొండా సురేఖ బర్తరఫ్‌తో తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ ఖాయంగా కనిపిస్తోంది. ఆమె ఖాళీ చేసిన దేవాదాయ శాఖ, అటవీ శాఖతో కలిపి మూడు ఖాళీలు ఏర్పడ్డాయి. దీంతో ఆ మూడు స్థానాలను భర్తీ చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. కొండా సురేఖ బర్తరఫ్ చేసిన వెంటనే ప్రజాప్రభుత్వం ముగ్గురు మహిళలకు నామినేటెడ్ పదవులను ఇచ్చింది. ఇదే వేడిలో మంత్రివర్గ విస్తరణ కూడా పూర్తి చేయాలని భావిస్తోంది. ఈ ఆదివారమే ఇందుకు ముహూర్తం ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు గురువారం సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్‌ను కలవడం కూడా ఈ ప్రచారానికి మరింత ఊతం ఇస్తోంది.

**మంత్రివర్గంలోనూ మార్పులు**

కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించడంతో కేబినెట్‌లో ఖాళీ అయిన 3 బెర్తులను భర్తీ చేసే అంశంపై కాంగ్రెస్ నేతల్లో ఆశలను రేకిత్తిస్తోంది. ఈ కేబినెట్ విస్తరణ సమయంలో కేబినెట్‌లో మార్పులు కూడా చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. మంత్రుల శాఖలను మార్చి.. కొత్తవారికి కేటాయించాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే కాంగ్రెస్ అధిష్ఠానంతో మంత్రివర్గ కూర్పుపై చర్చలు సాగిస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుత రాజకీయ సమీకరణాలను పరిశీలిస్తే.. ఆదివారం వరకే మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణకు

-2వ పేజీలో

# దేశానికే ఆదర్శం కావాలి

## రూ.5 వేల కోట్లతో నిర్మిస్తున్నఎడ్యుకేషన్ హబ్‌పై సీఎం రేవంత్‌రెడ్డి

- తమ ప్రభుత్వం పేదలను అమ్మలా ఆదుకుంటుందని వెల్లడి
- రెండు రోజుల కొడంగల్ పర్యటనలో భాగంగా పలు మండలాల్లో పర్యటన
- వివిధ అభివృద్ధి పనుల పరిశీలన.. గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం
- నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష



కొడంగల్, సెప్టెంబరు 05 (ప్రజాతీర్పు)

కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని.. అమ్మలా ఆదుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన సొంత నియోజకవర్గమైన కొడంగల్‌కు రెండు రోజుల పర్య టన కోసం వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి.. వికారాబాద్ జిల్లాలోని మద్దూరు, దౌల్తాబాద్, దుద్యాల మండలాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులను స్వయంగా పర్యవేక్షించారు. శుక్రవారం సాయంత్రం హెలికాప్టర్‌లో దుద్యాల మండలం హకీంపేట, లగచర్ల, పోలేపల్లి శివారుకు చేరుకున్న సీఎం రేవంత్‌రెడ్డి.. రూ. 5 వేల కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్ (విద్యా ప్రాంగణం) నిర్మాణ పనుల్లో పురోగతిని పరిశీలించారు. ఈ విద్యా ప్రాంగణం దేశానికి ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. పనుల్లో వేగం పెంచాలని.. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతకు పెద్దపీట వేస్తూనే

-2వ పేజీలో



# 9 రోజులు... 216 గంటలు వరదను జయించిన ఆ ఇద్దరు

## నేపాల్‌లో ఇద్దరు బాధితులకు కృష్ణాష్టమి రోజే పునర్జన్మ

- హరే కృష్ణ' మహామంత్రమే కాపాడిందన్న సంజయ్ షా
- ఆర్మీ ఆస్పత్రిలో కబిర్ మహర్జన్‌కు చికిత్స
- త్రిశూలి జలవిద్యుత్ ప్రాజెక్టు టన్నెల్ నుంచి కాపాడిన అధికారులు

-2లో

సరిగ్గా 9 రోజులు.. 216 గంటలు.. చుట్టూ చిమ్మచీకటి.. ఆకలేస్తున్నా తినడానికి తిండి లేదు. దాహమేస్తున్నా తాగడానికి మంచినీరు లేదు. అయినా బతుకుతామన్న ఆశను కోల్పోలేదు. శ్రీకృష్ణుడి నామస్మరణ చేస్తూ రేపటి కోసం ఎదురుచూస్తూ ఉండిపోయారు.

## 9 రోజులు... 216 గంటలు
# వరదను జయించిన ఆ ఇద్దరు

**కఠ్మాండు, సెప్టెంబరు 05**

అదృష్టం వారిపైపే ఉంది. ఎట్టకేలకు ప్రాణాలతో బయట పడ్డారు. పవిత్ర పర్వదినం కృష్ణాష్టమి రోజే వారికి పునర్జన్మ లభించడం గమనార్హం. ఆకస్మిక వరదలతో అతలాకుతలమైన నేపాల్‌లో ఈ అద్భుతం చోటుచేసుకుంది. త్రిశూలి 3ఏ జలవిద్యుత్ ప్రాజెక్టులోని ఒక సొరంగం నుంచి ఇద్దరు వ్యక్తులను అధికారులు శుక్రవారం రక్షించారు. వారిద్దరినీ ఈ ప్రాజెక్టులో మెకానికల్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్న కబిర్ మహర్జన్(45), ఫోర్‌మెన్ సంజయ్ షా(30)గా గుర్తించారు. మహర్జన్‌ను కఠ్మాండులోని నేపాల్ ఆర్మీ ఆసుపత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. మరోవైపు సంజయ్ షా నువాకోట్‌లోని త్రిశూలి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సెంట్రల్ నేపాల్‌లోని త్రిశూలి నది పరీవాహక ప్రాంతంలో ఆగస్టు 24న సంభవించిన ఆకస్మిక వరదల ధాటికి త్రిశూలి 3ఏ హైడ్రోపవర్ ప్రాజెక్టు సొరంగంలోకి నీరు చేరింది. అక్కడే విధి నిర్వహణలో ఉన్న కబిర్ మహర్జన్, సంజయ్ షా బయటకు రాలేకపోయారు. సొరంగం ముఖద్వారం మట్టితో మూసుకుపోయింది. అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. తొమ్మిది రోజుల అన్వేషణ ద్వారా వారిద్దరూ బయటపడ్డారు. గత తొమ్మిది రోజులుగా సొరంగంలో హరే కృష్ణ మహా మంత్రాన్ని జపిస్తూనే ఉన్నానని సంజయ్ షా భద్రతా సిబ్బందికి చెప్పాడు. ప్రమాదం జరిగినప్పుడు తాను కంట్రోల్ రూమ్‌లో పనిచేస్తున్నానని తెలిపాడు.

"కంట్రోల్ రూమ్‌లో పనిచేస్తున్నప్పుడు అందరి ప్రాణాలను కాపాడటమే నా బాధ్యత. ప్రమాదం తర్వాత అందరినీ బయటకు వెళ్లిపోవాలని ఆదేశించాను. మొదట నా ప్రాణాల కంటే సహచరుల ప్రాణాలే ముఖ్యమని భావించా. వారు బయటకు వెళ్లేదాకా అక్కడే వేచి చూశాను. నేను తప్పించుకోవడానికి అప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది. సొరంగం మూసుకుపోవడంతో నుంచి బయటకు రాలేకపోయాను. సొరంగం లోపల నా చట్టుపక్కల ముగ్గురు లేదా నలుగురు వ్యక్తులు ఉన్నట్లు గుర్తించా. వారితో మాట్లాడేందుకు ప్రయత్నించా. శబ్దాలు చేయడం ద్వారా సంభాషించగలిగాం. పవర్‌హౌస్ పరిసరాలతో సహా సొరంగం లోపలి భాగంలో మరికొంతమంది చిక్కుకుని ఉండొచ్చు. వారు ఏమైపోయారన్నది తెలియదు. ఆ సొరంగం చాలా పొడవైనది. వరద నీటి ఉధృతికి లోపలున్న కార్మికులు దూరంగా కొట్టుకుపోయి ఉండొచ్చు. అందరూ క్షేమంగా బయటపడే అవకాశమైతే లేదు"అని సంజయ్ షా చెప్పాడు. మాధేషి ప్రావిన్స్‌లోని సప్తరి జిల్లాకు చెందిన సంజయ్ షా చాలా రోజులుగా ఈ సొరంగంలో విధులు నిర్వర్తిస్తున్నాడు.

### నా భర్తకు ఇది పునర్జన్మ: మహర్జన్ భార్య

కబిర్ మహర్జన్ ప్రాణాలతో తిరిగిరావడం పట్ల ఆయన కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు. తన భర్తకు పునర్జన్మ లభించిందని మహర్జన్ భార్య హీరా శోభ చెప్పారు. ఆయనను రక్షించేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టిన రక్షక సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. తమ ప్రార్థనలు, ఎదురుచూపులు ఫలించాయని, ఇప్పుడు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గడచిన తొమ్మిది రోజులు తనకు, తన కుటుంబానికి అత్యంత బాధాకరమైనవని చెప్పారు.

తాము సరిగ్గా తినలేకపోయామని, నిద్ర కూడా పోలేదని అన్నారు. తన భర్త బతికే ఉన్నాడని, కచ్చితంగా తిరిగి వస్తాడని విశ్వసించానని వ్యాఖ్యానించారు. మరోవైపు ఇతర సొరంగాల్లో గాలింపు చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. వందలాది మంది కార్మికులు గల్లంతయ్యారు. వారి ఆచూకీ తెలియరావడం లేదు. నేపాల్ సైన్యం నేతృత్వంలోని భద్రతా దళాలు ప్రత్యేక పరికరాలను ఉపయోగించి గాలింపు, సహాయక చర్యలు సాగిస్తున్నాయి. కబిర్ మహర్జన్, సంజయ్ షాలు చిక్కుకుపోయిన సొరంగం లోపలి నుంచి అరుపులు వినిపించడంతో అతికష్టంమీద వారిని రక్షించగలిగామని అధకారులు వెల్లడించారు. 11 హైడ్రోపవర్ ప్రాజెక్టుల్లో పని చేస్తున్న 600 మందికిపైగా కార్మికులు వరదల్లో గల్లంతైనట్లు నేపాల్ స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారుల సంఘం ప్రకటించింది. కబిర్ మహర్జన్, సంజయ్ షాను సజీవంగా టన్నెల్ నుంచి బయటకు తీయడం సహాయక సిబ్బందిలో కొత్త ఆశను రేకెత్తించింది. మరికొందరిని కూడా కాపాడగలమని వారు భావిస్తున్నారు.

### శాటిలైట్ డేటాతో గుర్తింపు

త్రిశూలి 3ఏ జలవిద్యుత్ కేంద్రం వద్ద సొరంగంలో ఆచూకీ తెలియకుండా పోయిన 42 మంది కార్మికుల కోసం డజన్ల కొద్దీ సహాయక సిబ్బంది గత కొన్ని రోజులుగా తవ్వకాలు జరుపుతున్నారు. వారు ఉన్న ప్రదేశాన్ని కనిపెట్టడానికి శాటిలైట్ డేటాను ఉపయోగించారు. ఆ తర్వాత బురద, మట్టిని తొలగించడానికి భారీ యంత్రాలను రంగంలోకి దించారు. చేతులతో జాగ్రత్తగా తవ్వడం కొనసాగించడానికి ముందు దారిని సుగమం చేయడానికి పేలుడు పదార్థాలను ప్రయోగించారు. చివరకు ఇద్దరి ఆచూకీ మాత్రం కనిపెట్టగలిగారు. శుక్రవారం తొలుత సంజయ్ షాను సొరంగం నుంచి బయటకు తీశారు. కొద్దిసేపటికే తర్వాత కబీర్ మహర్జన్‌ను రక్షించారు. బయటకు వచ్చిన తర్వాత సంజయ్ షా అడిగిన మొదటి ప్రశ్న.. ఈ రోజు తేదీ ఏమిటి? అని. అత్యవసర వైద్య చికిత్స కోసం వారిద్దరినీ విమానంలో రాజధాని కఠ్మాండులోని సైనిక ఆసుపత్రికి తరలించారు. సంజయ్ షా పరిస్థితి నిలకడగా ఉండగా, మహర్జన్ పరిస్థితి విషమంగా ఉంది. అతడికి ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో చికిత్స అందిస్తున్నారు. నేపాల్‌భూటాన్ సరిహద్దుల్లో సంభవించిన భీకర వరదల్లో గల్లంతైన ఐదేళ్ల చిన్నారి సహా ముగ్గురు భారతీయులను శుక్రవారం నువాల్‌కోట్ జిల్లా త్రిశూలి బజార్ ప్రాంతంలో సహాయక సిబ్బంది కాపాడారు. వీరిని అభిజిత్ సురేశ్ పవార్, దీపికా అభిజిత్ పవార్, సమర్థ్ అభిజిత్ పవార్‌గా గుర్తించామని విదేశాంగ శాఖ తెలిపింది.

కఠ్మాండులోని భారత రాయబారి కార్యాలయం వీరిని విమానంలో స్వదేశానికి పంపించేందుకు ఏర్పాట్లు చేసిందని వివరించింది. దీంతో సురక్షితంగా బయటపడిన భారతీయుల సంఖ్య 166కు చేరుకుంది. మరోవైపు, 275 మంది భారతీయుల జాడ తెలియాల్సి ఉందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణ్ధీర్ జైశ్వాల్ తెలిపారు.చైనా నుంచి నేపాల్‌లోకి 1,907 మంది భారతీయులు సురక్షితంగా చేరుకున్నారని పేర్కొన్నారు. టిబెట్‌లో చిక్కుకుపోయిన వారిలో భారతీయులెవరూ లేరని చైనా ప్రభుత్వం తెలిపిందని జైశ్వాల్ వెల్లడించారు.

### 1,295కి చేరిన మృతుల సంఖ్య

నేపాల్‌లో వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య శుక్రవారం నాటికి 1,295కి చేరింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో గాలించినకొద్దీ మృతదేహాలు బయటపడుతూనే ఉన్నాయి. ఎనిమిది వేర్వేరు జిల్లాల్లో ఇప్పటివరకు 1,293 మృతదేహాలను వెలికితీశారు. చిత్వాన్ జిల్లాలో 359, తూర్పు నవల్‌పరాసిలో 221, పశ్చిమ నవల్‌పరాసిలో 212, నువాకోట్‌లో 186, రసువాలో 140, గోర్ఖాలో 72, ధాడింగ్‌లో 65, తనాహులో 38 మృతదేహాలను వెలికితీశారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో బీజేపీ చీఫ్?

(మొదటి పేజీ తరువాయి)

నమోదుకు సంబంధించి నోటిఫికేషన్ వచ్చే అవకాశాలున్నాయి. దీంతో ప్రధాన పార్టీల్లో ఆశావహులు, నేతలు ఈ రెండు సీట్లలో పోటీ కోసం అప్పుడే ప్రయత్నాలు మొదలు పెట్టారు. కొత్త పట్టభద్ర ఓటర్లను చేర్చుకునే ప్రయత్నాలు మొదలు, మిగతా వారి వివరాలు, సమాచారం సేకరణ ఇలా ముందస్తు ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ స్థానం నుంచి పార్టీ టికెట్ కోసం పోటీలో ఇప్పటికే 26 మంది గట్టి ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. ఈసారి హైదరాబాద్ గ్రాడ్యుయేట్ నియోజకవర్గం నుంచి బీజేపీ గెలిచేందుకు అన్ని అవకాశాలున్నాయని జాతీయ నాయకత్వానికి సైతం నివేదిక చేరిందట. అదీగాకుండా గతంలోనూ హైదరాబాద్ పట్టభద్రుల స్థానం నుంచి రాంచందర్‌రావు గెలిచిన సంగతి తెలిసిందే. గత ఎన్నికల్లోనూ స్వల్ప ఓట్ల తేడాతో బీఆర్ఎస్ అభ్యర్థి వాణీదేవి చేతుల్లో ఓడిపోయారు. ప్రస్తుతం మారిన రాజకీయ వాతావరణం, గత పార్లమెంట్ ఎన్నికల్లో 8 ఎంపీలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో 2 సీట్లు, కరీంనగర్ కార్పొరేషన్ కైవసం, గతంతో పోల్చితే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు ఇలా అన్ని అంశాలు అనుకూలంగా ఉన్నాయని పార్టీ నాయకత్వం భావిస్తోంది. హైదరాబాద్ ఎమ్మెల్సీ సీటు వచ్చే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపొందడం పక్కా అనే అభిప్రాయం పార్టీనేతల్లో వ్యక్తమవుతోంది. దీంతో రాంచందర్‌రావునే బరిలో నిలిపితే సరిపోతుందనే అభిప్రాయానికి బీజేపీ అగ్రనేతలు వచ్చినట్టుగా తెలుస్తోంది. వివిధ రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులుగా చట్టసభల్లో ప్రతినిధులు (ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు)కూడా ఉండడంతో ఇక్కడ కూడా రాంచందర్‌రావునే అభ్యర్థిగా ఆ పార్టీ అధిష్టానం ఎంపిక చేయవచ్చనే అభిప్రాయం వినిపిస్తోంది. ఇప్పటికైతే తాను రేసులో లేనని, పోటీ చేయాలని జాతీయ నాయకత్వం ఆదేశిస్తే మాత్రం దానిని శిరసా వహించక తప్పని పరిస్థితి ఉంటుందని రాంచందర్‌రావు 'సాక్షి'కి వెల్లడించారు.

## దేశానికే ఆదర్శం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

2027 మార్చిలోగా నిర్మాణాలు పూర్తి చేయాలని గడువు విధించారు. విద్యా ప్రాంగణం చుట్టూ వర్షం నీరు నిలవకుండా ఏర్పాట్లు చేయాలని.. ఇందుకోసం టెక్నాలజీ వినియోగించుకోవాలని సూచించారు. అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విద్యా ప్రాంగణంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల, నర్సింగ్ కళాశాల, ఫిజియోథెరపీ కళాశాల, పారామెడికల్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్, ఏటీసీ, సైనిక్ స్కూల్, వెటర్నరీ కళాశాల, 430 పడకల ఆసుపత్రి, ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. మక్తల్‌నారాయణపేటకొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. హకీంపేటలో రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన సీఎం.. తన నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. కొడంగల్ ఎత్తిపోతల భూసేకరణ పూర్తి చేయాలని.. ఫేజ్ 2 పనులకు త్వరలో టెండర్లు పిలవాలని సూచించారు. ఔటర్ రింగ్ రోడ్ల నిర్మాణంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంగా చర్చించి డిజైన్లు రూపొందించాలన్నారు. అలాగే మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్క్ భూసేకరణ, శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కొడంగల్ వరకు నిర్మించనున్న రేడియల్ రోడ్డుపైనా దృష్టి పెట్టాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అంతకుముందు మద్దూరు మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులతోపాటు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం కొనుగోలు చేసిన భూమి.. నేడు పేద పిల్లల భవిష్యత్తుకు పునాదిగా

## కాంగ్రెస్ 1000 రోజుల
# పాలనపై బీఆర్ఎస్ నిరసన కార్యక్రమం

**(మొక్క ఉపేందర్, ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) సెప్టెంబర్, 4:**

మేడ్చల్ జిల్లా మల్కాజ్గిరి జిహెచ్ఎంసి ఉప్పల్ జోన్ ఘట్కేసర్ సర్కిల్ 8వ డివిజన్ పోచారంలో కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల విఫల పాలనపై అన్నోజిగూడ వికలాంగుల కాలనీలో పోచారం డివిజన్ ప్రధాన కార్యదర్శి శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ చైర్మన్ చామకూర భద్రారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల నాయకులు, తెలంగాణ వికలాంగుల విద్యార్థి ఉద్యమ జేఏసీ నాయకులు మొక్క ఉపేందర్ గౌడ్ మాట్లాడుతూ.. వికలాంగులకు ఇచ్చే 4 వేల పింఛను 6 వేలు కు పెంచి పింఛన్లు ఇస్తామని, అన్ని రకాల పింఛన్లు 2000 పెంచి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామన్న కాంగ్రెస్, వికలాంగ సమాజాన్ని అన్ని రకాల పింఛన్దారులను మోసం చేసిందని, మహిళలకు వలె, రాష్ట్ర రోడ్డు రవాణాలో దివ్యంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తానని, వికలాంగులకు స్త్రీ-శిశు సంక్షేమ శాఖ నుండి స్వతంత్ర శాఖ ఏర్పాటు చేస్తామని, వికలాంగుల చట్టం 2016 కచ్చితంగా అమలు చేస్తామని, బ్యాక్లాగ్ పోస్టులు నోటిఫికేషన్ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని, ఏ ఒక్క హామీను కూడా నెరవేర్చలేదని ఇప్పటికే మూడు సంవత్సరాల కాలం గడిచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యంగులకు అన్ని రకాల పింఛన్దారులకు 66 వేల పెన్షన్ బాకీ ఉన్నారని, ఇకనైనా వెంటనే 6 వేల రూపాయలు ఇచ్చి పింఛన్ పెంచి ఇవ్వాలని, అన్ని రకాల పింఛన్లను ?2,000 కు పెంచి ఇవ్వాలని, నేనిచో పింఛన్దారుల సమాజం సమాజంతో కాంగ్రెస్ పార్టీ తనకున్న మంచి పేరును పోగొట్టుకుంటుందని, అది కూడా రేవంత్ రెడ్డి వల్ల జాతీయ పార్టీ పేరు చెడిపోతుందని, నేడు ప్రాంతీయ పార్టీలే ధైర్యంగా పెన్షన్లు పెంచిస్తున్నాయని, అందుకు తన గురువు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని చూసి నేర్చుకోవాలని తెలియజేశారు.



వికలాంగులు ధర్నా చేస్తున్న స్పందించకుండా చూస్తున్నారు తప్ప ఇచ్చిన హామీలను నెరవేర్చే పనులు చేయట్లేదని, ఇకనైనా మొద్దు నిద్ర విడాలని, లేనిచో జాతీయ పార్టీ సైతం కొన్ని జాతీయ పార్టీలు వాటి ఉనికి ఎలా ప్రజల్లో కొనుమరుగైపోతుందో గుర్తించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని ఈ సందర్భంగా మొక్క ఉపేందర్ డిమాండ్ చేస్తూ.. ఇచ్చిన హామీలను అమలు చేయనిచో పార్టీ కనుమరుగై పోవడం తప్పదు జాగ్రత్త అంటూ హెచ్చరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ చైర్మన్ చామకూర భద్రారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మైన మాయమాటలు చెప్పి చివరికి రాష్ట్ర వికలాంగులను కూడా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని,18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థినికి స్కూటీలు ఇస్తానని. మహిళలకు 2500 ఇస్తామని యువకులకు ప్రతి ఏటా లక్ష ఉద్యోగాలు ఇస్తామని అబద్ధపు హామీలు ఇచ్చి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రతి వర్గం నుండి వ్యతిరేక పవనాలు విస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామాలలో తిరుగని పరిస్థితి ఏర్పడిందని, ఆయన అన్నారు. వారు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని మేము ప్రశ్నిస్తే, మేము చేస్తున్న నిరసన దీక్షను అధికార దాహంతో టెంటులను ఫ్లెక్సీలను పోలీసుల సహకారంతో తీయించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ మొహం పెట్టుకొని ప్రజల వద్దకు వస్తారని ఆయన ప్రశ్నించారు. వారు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పనిన భయపడేది లేదని, ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన అన్నారు. ఇప్పటికైనా వారిచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలను ప్రజలకు అందించాలని లేనియెడల బిఆర్ఎస్ పార్టీ పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన అన్నారు. అనంతరం వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి, మాజీ రైతు సహకార సంఘం చైర్మన్ డొంకిని బిక్షపతి గౌడ్, ఘట్కేసర్ మండల పార్టీ అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు మహిళలు వికలాంగుల కాలనీ నాయకులు నూనె ముంతల రాములు గౌడ్, జి యాదగిరి, మాడా శ్యామ్ కుమార్, బి రాజు, భాగం శ్రీనివాసరావు చౌదరి తదితర కాలనీ నాయకులు, అన్ని రకాల పెన్షన్ దారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కొండా కొత్త జెండా!

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ వేదిక ఏర్పడితే, స్థానికంగా ప్రజాబలం ఉన్న నాయకులకు ప్రత్యామ్నాయ అవకాశం లభించవచ్చనే అభిప్రాయం ఉంది. అయితే కేవలం నాయకులను సమీకరించడం కాకుండా, స్పష్టమైన రాజకీయ అజెండా, బలమైన సంస్థాగత నిర్మాణం ఉంటేనే కొత్త రాజకీయ శక్తి నిలదొక్కుకోగలదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

### సవాలే.. అయినా..

తెలంగాణలో రాజకీయ పోటీ మరింత బహుముఖంగా మారుతున్న నేపథ్యంలో చిన్న రాజకీయ శక్తుల పాత్ర కూడా ప్రాధాన్యం సంతరించుకోవచ్చు. హోరాహోరీ ఎన్నికల్లో కొన్ని స్థానాల్లో ప్రభావం చూపగలిగితే, భవిష్యత్ అధికార సమీకరణాల్లో కొత్త రాజకీయ వేదిక కీలక పాత్ర పోషించే అవకాశాన్ని పూర్తిగా కొట్టిపారేయలేమని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. అయితే రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం చూపాలంటే బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణం వరకు పటిష్టమైన వ్యవస్థ అవసరం. బీసీ మేధావులు, సామాజిక వర్గాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు, మద్దతుదారులతో విస్తృతంగా అభిప్రాయ సేకరణ జరుగుతున్నట్లు సమాచారం. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను కలవడం, వివిధ వర్గాల సమస్యలను తెలుసుకోవడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వవచ్చనే చర్చ కూడా ఉంది. కొండా దంపతులకు రాజకీయ అనుభవం, ప్రజల్లో గుర్తింపు, బలమైన అనుచరగణం వంటి అంశాలు అనుకూలంగా కనిపిస్తున్నాయి. అదే సమయంలో ఒక ప్రాంతంలో ఉన్న రాజకీయ ప్రభావాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడం పెద్ద సవాలే. విభిన్న సామాజిక వర్గాలను సమన్వయం చేయడం, అన్ని జిల్లాల్లో నాయకత్వాన్ని నిర్మించడం, ప్రజల్లో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా విశ్వాసాన్ని పొందడం వంటి అంశాలే ఏ కొత్త రాజకీయ ప్రయత్నం విజయాన్ని నిర్ణయిస్తాయి. మొత్తంగా, కొండా దంపతుల భవిష్యత్ రాజకీయ కార్యాచరణపై సాగుతున్న చర్చ తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. బీసీల రాజకీయ ప్రాతినిధ్యాన్ని కేంద్రంగా చేసుకుని కొత్త వేదిక రూపుదిద్దుకుంటుందా? లేదా ప్రస్తుత రాజకీయ వ్యవస్థలోనే వారి ప్రయాణం కొనసాగుతుందా? అన్నది రాబోయే రోజుల్లో స్పష్టత కానుంది.




## ఎవరా ముగ్గురు?

(మొదటి పేజీ తరువాయి)

'ముహూర్తం' ఖరారయ్యే అవకాశంపై జోరుగా అంచనాలు పెరుగుతున్నాయి. కేవలం ఒక్కరి తొలగింపుతో ఆగకుండా ఖాళీగా ఉన్న స్థానాలు, పెండింగ్‌లో ఉన్న శాఖల విషయంలో పూర్తి రీ-అరేంజ్‌మెంట్ జరగవచ్చని భావిస్తున్నారు.ప్రపంచ పటాలు పరిశీలించండి

**ఎవరి ప్రయత్నాల్లో వారు.. :** మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ అయిందన్న ప్రచారం నేపథ్యంలో పదవులు ఆశిస్తున్న ఎమ్మెల్యేలు ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు. ప్రస్తుతానికి ఈ విస్తరణలో ఎవరి ఛాన్స్ ఉంటుందనే దానిపై మాత్రం క్లారిటీ లేదు. అయినా బీసీ, ఎస్టీ వర్గాలకు చెందిన ఎమ్మెల్యేల ప్రాధాన్యం పెరిగే అవకాశం ఉందనే చర్చ నడుస్తోంది. అలాగే, కొందరు సీనియర్ నేతలకు, పార్టీకి సేవలతో పాటు రాజ కీయ సమీకరణల ప్రభావంతో కీలక బెర్తులు దక్కే అవకాశాలపై కాంగ్రెస్ వర్గాలు మాట్లాడుకుంటున్నాయి. అదే సమయంలో కొండా సురేఖ శాఖ దేవా దాయ, అట వీ, పర్యావరణ వంటి కీలక శాఖలను ఏ విధంగా హ్యాండిల్ చేస్తారన్న చర్చ కూడా సాగుతోంది. కొండా సరేఖ ఎపిసోడ్‌కు ఎండ్‌కార్డు వేసిన నేపథ్యంలో మం త్రివర్గాన్ని కూడా పునర్వ్యస్థీకరించాలని రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం.

## బీసీలంటే అలుసా?

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ఇదే కారణమైతే కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కూడా మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి కదా అని ప్రశ్నించారు. కొండా సురేఖ బీసీ కావడం వల్లే ఆమెను మంత్రివర్గం నుంచి తొలగించారని ఆరోపించారు. బీసీల ఓట్లతో గెలిచి బీసీలకు సీఎం రేవంత్‌రెడ్డి.. కాంగ్రెస్ ప్రభుత్వం వెన్నుపోటు పొడుస్తుందని ఆరోపించారు. కొండా సురేఖ ఉదంతంతో రాష్ట్రంలోని బీసీలంతా కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా దండుకట్టే అవకాశముందని, ఈ ప్రమాదాన్ని సీఎం రేవంత్‌రెడ్డి గ్రహించాలని హితవు పలికారు.

## గాల్లో ఉండగానే 'హైడ్రాలిక్' విఫలం

(మొదటి పేజీ తరువాయి)

పైలట్ విఫలమయ్యాడు. దీంతో ఏఏఐబీ పైలట్‌పై చర్యకు సిఫారసు చేస్తూ ఏఏఐబీ ప్రాథమిక నివేదికను సిద్ధం చేసింది. అయితే పైలట్ మత్తుమందులు తీసుకోవడానికి, హైడ్రాలిక్ వ్యవస్థలు విఫలమయ్యేందుకు సంబంధం ఉన్నదీ లేనిది మాత్రం ఈ నివేదిక స్పష్టం చేయలేదు. విచారణ కొనసాగుతోందని మాత్రం తెలిపింది. ఘటన జరిగిన సమయంలో వాతావరణ పరిస్థితులు అంత ప్రతికూలంగా ఏమీ లేకపోవడంతో ఏఏఐబీ అధికారులు హైడ్రాలిక్ వ్యవస్థలు, ఇతర కారణాలపై దృష్టి పెట్టారు. సుమారు పది పేజీలున్న ప్రాథమిక నివేదిక ప్రకారం ఘటన జరిగిన సమయంలో విమానానికి సంబంధించిన పచ్చ, నీలి, పసుపు హైడ్రాలిక్ వ్యవస్థలు ఒకేసారి విఫలమయ్యాయి. ఆ తరువాత కొన్ని సెకన్లలోనే పనిచేయడం మొదలైనప్పటికీ తాత్కాలిక వైఫల్యం కారణంగా విమానం కేబిన్ లోపల భారీ నష్టం జరిగింది. సీలింగ్ ప్యానెళ్లలో పగుళ్లు ఏర్పడ్డాయి, సీట్లపైనున్న బిన్స్ చెల్లాచెదురయ్యాయి. అలాగే కుర్చీ ల హ్యాండ్ రెయిల్స్ ధ్వంసమయ్యాయి. కోపైలట్‌పై జరిపిన పరీక్షల్లో నెగటివ్ వచ్చిందని ఈ నివేదిక తెలిపింది. పైలట్ విషయంలో పరీక్షలు పాజిటివ్‌గా తేలినందున డీజీసీఏ తగిన చర్యలు తీసుకోవాలని సిఫారసు చేసింది.

### పైలట్‌కు ఉద్వాసన

ఫుకెట్ నుంచి ఢిల్లీకి వస్తున్న విమానం భారీ కుదుపులకు గురై 24 మంది గాయపడిన ఘటనలో ప్రధాన పైలట్‌కు ఎయిర్ ఇండియా శుక్రవారం ఉద్వాసన పలికింది. ప్రమాద ఘటన తరువాత న్యూఢిల్లీలో పైలట్‌పై జరిపిన మాదకద్రవ్యాల పరీక్షలు పాజిటివ్‌గా తేలిన విషయం తెలిసిందే. భద్రత, ఫిట్‌నెస్, రెగ్యులేటరీ అంశాలకు సంబంధించిన ఎలాంటి ఉల్లంఘనలను సహించేది లేదని, అందువల్లనే పైలట్‌ను తక్షణం ఉద్యోగం నుంచి తొలగించామని ఎయిర్ ఇండియా ఒక ప్రకటనలో తెలిపింది.



# వింధ్య వ్యాలీలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 4 (ప్రజా తీర్పు)**

జిల్లా కేంద్రంలోని మెహర్ నగర్ వింధ్య వ్యాలీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్పర్సన్ రామవరం లక్ష్మీ ప్రకాష్ రావు ప్రారంభించి మాట్లాడారు. శ్రీకృష్ణ జీవితం మనకు ధర్మం, సత్యం, ధైర్యం వంటి విలువలను నేర్పుతుందన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ జి ప్రశాంత్ శ్రీకృష్ణుడు, రాధా, గోపికల వేషధారణలో ఉన్న చిన్నారులచే కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఉట్టి కొట్టించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థుల తల్లులకు పాట్ పెయింటింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ రామవరం పృథ్వీరావు, వైస్ ప్రిన్సిపాల్ అమల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# బోడుప్పల్‌లో ఆర్టీసీ సిబ్బందికి బాత్రూములు ఎక్కడ..? ప్రయాణికులకు నీడ ఎక్కడ..?

- బోడుప్పల్ బస్టాండ్ లేదా శిక్షగారం..? నీడ లేదు, సదుపాయాలు లేవు.
- ఫిర్యాదులు విన్నా స్పందన లేదు, బోడుప్పల్ లో అధికారులు ఎక్కడ..?
- ఆర్టీసీ సిబ్బంది పడుతున్న బాధ వర్ణానితం..
- ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ సిబ్బంది విన్నపం.

**మేడిపల్లి, సెప్టెంబర్ 4 (ప్రజాతీర్పు):**

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ ప్రాంతం రోజురోజుకూ జనసంచారం పెరుగుతున్న కీలక కేంద్రంగా మారింది. వాహనదారులు, ప్రయాణికులతో ఎప్పుడూ కిక్కిరిసే ఈ ప్రాంతంలో కనీస సౌకర్యాల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ముఖ్యంగా ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు మరియు సాధారణ ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు చూస్తే అధికారుల నిర్లక్ష్యం బహిర్గతమవుతోంది. ప్రస్తుతం ఆర్టీసీ డ్రైవర్‌లు, కండక్టర్లు సురభి కాంప్లెక్స్ చుట్టుపక్కల ప్రాంతాల్లోనే బాత్రూమ్ అవసరాలు తీర్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సరైన మరుగుదొడ్లు లేకపోవడం, తినడానికి లేదా విశ్రాంతి తీసుకోవడానికి నీడ లేకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా ఎటువంటి స్పందన లేకపోవడం బాధాకరం. ఇక ప్రయాణికుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. బోడుప్పల్ కమాన్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు, సాయిబాబా ఆలయం నుండి మల్లాపూర్ వెళ్లే ప్రధాన మార్గం, అలాగే ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ప్రతిరోజూ వందలాది మంది బస్సుల కోసం వేచి చూస్తుంటారు. కానీ వారికి కూర్చునేందుకు షెడ్లు లేకపోవడం, ఎండలోనూ వానలోనూ నిలబడి ఉండాల్సి రావడం సాధారణమైపోయింది. బస్సు కోసం ఎదురు చూస్తూ ప్రయాణికులు ఎండలో కాలిపోతూ, వానలో తడుస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు, వృద్ధులు, పిల్లలు అయితే మరింత కష్టాలను ఎదుర్కొంటున్నారు. తాగునీరు, బెంచీలు, బస్ షెల్టర్లు వంటి కనీస వసతులు లేకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు మాట్లాడుతూ–"రోజంతా డ్యూటీలు చేస్తూ సరైన బాత్రూమ్ సౌకర్యం లేకపోవడం చాలా ఇబ్బందిగా మారింది. విశ్రాంతి తీసుకునే చోటు కూడా లేకుండా పనిచేయడం కష్టంగా ఉంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రయాణికులు మాట్లాడుతూ– "బోడుప్పల్ వంటి రద్దీ ప్రాంతంలో బస్ షెల్టర్లు లేకపోవడం ఆశ్చర్యకరం. ఎండలో, వానలో ఇబ్బందులు పడుతూ బస్సుల కోసం ఎదురు చూడాల్సి వస్తోంది. కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి" అని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బోడుప్పల్ ప్రాంతంలో ఆర్టీసీ సిబ్బందికి ప్రత్యేక బాత్రూమ్‌లు, విశ్రాంతి కేంద్రాలు, అలాగే ప్రయాణికుల కోసం బస్ షెల్టర్లు, తాగునీరు, బెంచీలు ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో సమస్యలు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

# అనారోగ్య బాధితుడికి ఆర్థిక సాయం



- మానవత్వంతో అండగా నిలిచిన హోమ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ధనపురి సాగర్

**(ఇమ్రాన్ జోహ్రా, కరీంనగర్, ప్రజా తీర్పు,) సెప్టెంబర్ 4**

కరీంనగర్ నగరంలోని కట్టరాంపూర్ ప్రాంతానికి చెందిన సంపత్ అనారోగ్యంతో పాటు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న హోమ్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ధనపురి సాగర్ మానవత్వంతో స్పందించారు. సంపత్ షుగర్, డయాలసిస్ సమస్యలతో బాధపడటంతో పాటు రెండు కళ్లూ కనిపించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న సాగర్.. బాధితుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా సంపత్ కుటుంబానికి రూ.4,000 ఆర్థిక సాయం అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న సంపత్‌ను, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చిన ధనపురి సాగర్.. భవిష్యత్తులోనూ కుటుంబానికి తనవంతు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆపదలో ఉన్న వారికి తనవంతు సహాయం అందిస్తూ మరోసారి మానవత్వాన్ని చాటుకున్న ధనపురి సాగర్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోశాధికారి టి. తిరుపతి, శేఖర్ పాల్గొన్నారు.

# శ్రావణ శుక్రవారం సందర్భంగా మహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు

భారీగా తరలివచ్చిన మహిళా భక్తులు.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ ) సెప్టెంబర్ 04**



వేములవాడ శ్రీమహాలక్ష్మి ఆలయంలో శ్రావణ శుక్రవారం ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. లోకకల్యాణం కోసం విశేష హోమం నిర్వహించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో శ్రావణ మాసం నాలుగో శుక్రవారం సందర్భంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. శ్రీ పార్వతీ రాజరాజేశ్వరస్వామివారి ఆలయానికి అనుబంధంగా ఉన్న మహాలక్ష్మి ఆలయంలో జరిగిన పూజల్లో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. లోకకల్యాణం, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను కాంక్షిస్తూ విశేష హోమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. శ్రావణ శుక్రవారం కావడంతో ఉదయం నుంచే ఆలయానికి మహిళా భక్తులు తరలిరావడంతో పరిసర ప్రాంతాలు సందడిగా మారాయి. బ్రాహ్మీ ముహూర్తంలో అమ్మవారికి మహాభిషేకం నిర్వహించారు. అనంతరం వేద మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం 8 గంటల నుంచి లోకకల్యాణం, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలను కోరుతూ విశేష హోమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. హోమం అనంతరం సువాసినుల ఆధ్వర్యంలో సామూహిక లక్ష్మీ సహస్రనామ కుంకుమార్చనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చనలు సమర్పించారు. ఈ సందర్భంగా ఓ మహిళా భక్తురాలు 108 కమల పుష్పాలను అమ్మవారికి సమర్పించి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటలకు శ్రీరాజరాజేశ్వరస్వామివారి ప్రధాన ఆలయం నుంచి అర్చకులు, వేద పండితులు మంగళ వాయిద్యాలు, మేళతాళాల నడుమ ఊరేగింపుగా మహాలక్ష్మి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి షోడశోపచార పూజలు, విశేష కుంకుమార్చనలు నిర్వహించారు. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని శ్రీరాజరాజేశ్వరీ దేవి అమ్మవారికి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం 64 ఉపచారాలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. సూర్యాస్తమయ వేళ నిర్వహించిన ఛాయానక్త పూజకు శాస్త్రాల్లో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని రాజన్న ఆలయ అర్చకులు నమిలికొండ రాజేశ్వరశర్మ పేర్కొన్నారు. ఈ పూజలో పాల్గొంటే దారిద్ర్య బాధలు తొలగి ఆర్థికాభివృద్ధి, సంతాన సౌభాగ్యం, వంశాభివృద్ధి కలుగుతాయని ఆయన తెలిపారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయానికి వచ్చిన మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకుని చీర, సారె, ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. లక్ష్మీ స్తోత్రాలను పఠిస్తూ పరస్పరం పసుపు, కుంకుమలు, వాయనాలు అందజేసుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఏఈవో జయకుమారి, ఆలయ పర్యవేక్షకులు పూజిత, వెంకటలక్ష్మి, వేద పండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడంతో మహాలక్ష్మి ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

# కరీంనగర్‌లో అగ్నిప్రమాదం.. విశ్వ బేకరీలో చెలరేగిన మంటలు




**(ఇమ్రాన్ జోహ్రా, కరీంనగర్, ప్రజా తీర్పు) సెప్టెంబర్ 4**



కరీంనగర్‌లోని జగిత్యాల రోడ్డులో ఉన్న విశ్వ బేకరీలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కోర్టు చౌరస్తా దాటిన తర్వాత ఉన్న బేకరీలో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఫైర్ ఇంజిన్‌తో సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. మంటలు భారీగా వ్యాపించకుండా సిబ్బంది శ్రమిస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు, జరిగిన ఆస్తి నష్టం, ఇతర వివరాలు తెలియాల్సి ఉంది. ఘటనపై పూర్తి సమాచారం అధికారుల నుంచి రావాల్సి ఉంది.



# అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ శోభాయాత్ర

ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 04**

కరీంనగర్ సాయినగర్‌లో వెలసిన శ్రీ మురళీ కృష్ణ మందిరంలో 'సుందర్ సత్సంగ్' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం నిర్వహించిన శ్రీకృష్ణ, రాధ, గోపికల వేషధారణలో చిన్నారుల శోభాయాత్ర భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ శోభాయాత్రకు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం చిన్నారుల వేషధారణను తిలకించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ, శ్రీకృష్ణ పరమాత్మ బోధనలు నేటి సమాజానికి ఎంతో ఆదర్శనీయమని అన్నారు. ధర్మం, సత్యం, కర్తవ్యనిష్ఠ, మానవతా విలువలను శ్రీకృష్ణుడు తన బోధనల ద్వారా ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ప్రశాంతతకు, సమాజంలో ఐక్యతకు దోహదపడతాయని మేయర్ తెలిపారు. చిన్నారులను సంప్రదాయ పండుగలు, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలకు చేరువ చేయడం అభినందనీయమన్నారు. రాధాకృష్ణులు, గోపికల వేషధారణలో చిన్నారులు పాల్గొని నిర్వహించిన శోభాయాత్ర అందరినీ ఆకట్టుకుందని, ఇటువంటి కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని మేయర్ పేర్కొన్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బొడ్ల కృష్ణ, కార్యదర్శి ఇ. సురేందర్ రావు, కోశాధికారి రాచర్ల వసంతం, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రముఖులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద ప్రజల పొట్ట కొడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- కాంగ్రెస్ 1000 రోజుల పాలన అంతా మోసమే
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి )సెప్టెంబర్ 04:**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ, పేద ప్రజల పొట్ట కొడుతుందని రాష్ట్ర మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. ప్రభుత్వ హామీలు అమలు చేయడంలో విఫలంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం "వంటా–వార్పు" నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఏ వర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిందని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు గడుస్తున్నా, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. తులం బంగారం, మహిళలకు నెలకు రూ. 2,500 భృతి, విద్యార్థినులకు ఉచిత స్కూటీల పంపిణీ వంటి కీలక హామీలను పక్కనబెట్టి ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. ?కేసీఆర్ సంక్షేమ కేసీఆర్ హయాంలో ఎంతో ఆదరణ పొందిన బీసీ బంధు, ఎస్సీ బంధు, కేసీఆర్ కిట్, పెన్షన్ల పెంపు వంటి ప్రజాకర్షక పథకాలను నిలిపివేసి ప్రభుత్వం పేదల పొట్ట కొడుతోందని విమర్శించారు.?1000 రోజుల పాలనలో అభివృద్ధి శూన్యమని, కేవలం ప్రకటనలకే పరిమితమైన కాంగ్రెస్ నాయకులు క్షేత్రస్థాయి సమస్యలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు.మూడేళ్ల కాలానికి సంబంధించి ప్రతి మహిళకు సుమారు 82,500 వరకు బాకీ పడ్డారని, వృద్ధులకు పింఛన్ 4,000 ఇస్తామని ఆశ చూపి మోసం చేశారని, గతంలో కేసీఆర్ ప్రభుత్వం పింఛన్లను ఎంతగానో పెంచిందని గుర్తుచేశారు. బిఆర్ఎస్ హయాంలో రైతు బంధు, ఉచిత విద్యుత్, సాగునీరు మరియు 94,000 కోట్ల కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా తెలంగాణలో ధాన్యం ఉత్పత్తి పెరిగిందని సమర్థించారు. ప్రస్తుత ప్రభుత్వంలో యూరియా కొరత, నీటి ఎద్దడి సమస్యలు వచ్చాయని విమర్శించారు.బిఆర్ఎస్ హయాంలో ఒక్కో విద్యార్థిపై సంవత్సరానికి 1.20 లక్షల వరకు వెచ్చించి అంతర్జాతీయ స్థాయి నాణ్యమైన విద్య అందించేలా గురుకుల వ్యవస్థను బలోపేతం చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వంలో సరైన పర్యవేక్షణ లేక పాఠశాలల్లో మౌలిక వసతులు క్షీణించాయని, అడ్మిషన్లు తగ్గిపోయి వేలాది బడులు మూతపడే పరిస్థితికి వచ్చాయని ఆరోపించారు.కేసీఆర్ ప్రభుత్వంలో దివ్యాంగులకు పింఛన్ 4,016 వరకు పెంచగా, ప్రస్తుత ప్రభుత్వం దివ్యాంగులకు సంబంధించిన సంక్షేమ పథకాలను పక్కన పెట్టిందని విమర్శించారు.గతంలో బొమ్మరెడ్డిపల్లి ఎక్స్టెన్షన్ కెనాల్ కోసం 19 కోట్లు మంజూరు చేసి మూడు గ్రామాలకు (పత్తిపాక, కొత్తపల్లి, బొమ్మరెడ్డిపల్లి) నీటి సౌకర్యం కల్పించే పనులు చేపట్టామని, ఈ ప్రభుత్వం ఆ పనులను పక్కన పడేసిందని ప్రశ్నించారు.?ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడానికి బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు సన్నద్ధం కావాలని కొప్పుల ఈశ్వర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూస్కూరి జితేందర్ రావు, గుండాటి జితేందర్ రెడ్డి, ముత్యాల బలరాం రెడ్డి, ఏలేటి కృష్ణారెడ్డి, మారం జలంధర్ రెడ్డి, ఆవుల శ్రీనివాస్, దేవి నళినికాంత్, గుర్రం మోహన్ రెడ్డి, సింహాచలం జగన్, గాజుల మల్లేశం, పత్తిపాక వెంకటేష్, జూపాక కుమార్, మహిళా నాయకురాలు, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కరీంనగర్ లో కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీ

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 04**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో 1000 రోజుల ప్రజా పాలన - ప్రజా సంక్షేమ దినోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద సంబరాలు నిర్వహించి, నగరంలోని ప్రధాన వీధుల గుండా భారీ బైక్ ర్యాలీ చెపట్టారు. ఈ ర్యాలీ ఇందిరా చౌక్ నుండి ప్రారంభమై రాజీవ్ చౌక్, గాంధీ చౌక్, బాబు జగ్జీవన్ రావ్ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు వెలిచాలా రాజేందర్ రావు, ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, పురుమల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ"రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పేదలకు అందుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 75 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతి పథకం పారదర్శకంగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ నేరుగా చేరుతోంది. గత పాలనలో మాదిరిగా ఫామ్ హౌస్ పాలన కాదు, ఇది ప్రజల గడప వద్ద పాలన. మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత వంటి పథకాలతో ప్రతి ఇంట్లో వెలుగులు నింపాం. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపినట్టు పేర్కొన్నారు. ఫామ్ హౌస్ లో నిద్రపోతున్న కేసీఆర్ ను లేపడానికి చార్జ్ షీట్ పేరుతో నాటకాలు ఆడుతున్నాయి. తెలంగాణ ప్రజలు మాత్రం ప్రజా పాలనను మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో కరీంనగర్ ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఎంసీ చైర్మన్ ఆకుల నర్సయ్య ఆకారపు భాస్కర్ రెడ్డి ఎండి తాజ్ శ్రావణ్ నాయక్ వరాల నర్సింగం సిహెచ్ బుచ్చి రెడ్డి కాంతాల జగన్ రెడ్డి పడాల అజయ్ గౌడ్ వెన్నం రజిత రెడ్డి మునిగంటి అనిల్ రేగొండ సందీప్ ఇమ్రాన్ వంగల విద్యాసాగర్ మూల కృష్ణారెడ్డి పర్వత మల్లేశం మడుపు మోహన్ కామ్ రెడ్డి రామ్ రెడ్డి సాయిని తిరుపతి శిల్ప ఫహాద్ రాచకొండ ప్రభాకర్ మాదాసు శ్రీనివాస్ మల్లారెడ్డి కోడూరు రవీందర్ గౌడ్ ఆసిఫ్ గడప అజయ్ అట్టెపు వేణు టేల భూమయ్య చింతల కిషన్ దన్న సింగ్ కూర నరేష్ రెడ్డి వేల్పుల వెంకటేష్ అబ్దుల్ రహమాన్ లింగంపల్లి బాబు దండి రవీందర్ గాండ్ల అంజయ్య వీర దేవేందర్ విక్టర్ అమీర్ హాజీ గోపు మల్లారెడ్డి ఖలీముద్దీన్ కాశి పాక రాకేష్ నిహాల్ ఇమ్రాన్షని కంకణాల అనిల్ సత్తినేని శ్రీకాంత్ లాయకు కర్రె పావని మాజీద్ అలీ ఖాన్ తోట అంజయ్య కూన దామోదర్ మాలోతు మహాలక్ష్మి మార్కరాజు నెల్లి నరేష్ ఫజల్ పెంట శేఖర్ ఖలీల్ స్వప్న శ్రీ గసగంటి కుమార్ రంగ నాయక్ సుధాకర్ నాయక్ బషీరుద్దీన్ రాచర్ల పద్మ అందశంకర్ యనముల మంజుల సుంకర గణపతి గడప శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## సింగరేణి 12 వ, వేజ్ బోర్డు వేతన కమిటీ లో విశ్రాంత ఉద్యోగులకు 50% పెన్షన్ పెంచాలి :

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల) సెప్టెంబర్ 4**

సింగరేణి డిమాండ్ లలో బొగ్గు పెన్షన్ దారులకు కరువు భత్యం తో కూడిన 50% శాతం పెన్షన్ పెంచే డిమాండ్ ను కూడా పొందుపరచాలని జాతీయ కార్మిక సంఘాలకు సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేస్తుంది. గత 25 సంవత్సరాల కాలం నుండి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ను కరువు భత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ను పెంచే విధంగా 12 వ, వేజ్ బోర్డు డిమాండ్ ల లో పొందుపరచాలని సింగరేణి లోని 5 జాతీయ కార్మిక సంఘాల నాయకులను ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ , ఎల్ ఐ సి కాలనీ మరియు ఐబీ ఏరియా లలోని సింగరేణి విశ్రాంత కార్మికులతో జరిగిన సమావేశంలో జాతీయ కార్మిక సంఘాలను డిమాండ్ చేశారు. అదే విధంగా అతితక్కువ పెన్షన్ పొందుతున్న బొగ్గు పెన్షన్ దారులకు కనీస పెన్షన్ 15 వేలు గా ఇచ్చే విధంగా వేతన సవరణ చర్చల్లో డిమాండ్ చేయాలని , సిపిఆర్ఎమ్ఎస్ వైద్య సౌకర్యాలకు 8 లక్షలకు బదులు 25 లక్షలు చెల్లించే విధంగా డిమాండ్ చేయాలని , పెరిగిన గ్రాడ్యూటీ సీలింగ్ ను అధికారులకు మాదిరిగానే 2017 నుండే విశ్రాంత ఉద్యోగులకు చెల్లించే విధంగా కృషి చేయాలని యూనియన్ నాయకులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ సింగరేణి లో జరిగే ఎన్నికల్లలో విశ్రాంత ఉద్యోగులకు ఓటు హక్కు లేదనే ఉద్దేశంతో బొగ్గు పెన్షన్ దారుల సమస్యలను జాతీయ కార్మిక సంఘాల నాయకులు పట్టించుకోవడం లేదని సింగరేణి లో జరిగే రాబోయే యూనియన్ ఎన్నికలల్లో మాకు విశ్రాంత ఉద్యోగులకు ఓటు హక్కు లేకపోయినా కారుణ్య నియామకాల ద్వారా సింగరేణి లో విధులు నిర్వహిస్తున్న మా కొడుకులు , మా అల్లుళ్లు మరియు మా కూతుర్లు దాదాపు సింగరేణి లో 15,16 వేల మంది విధులు నిర్వహిస్తున్నారనే విషయాన్ని జాతీయ కార్మిక సంఘాలు మరిచిపోకూడదు అని , విశ్రాంత ఉద్యోగుల బొగ్గు పెన్షన్ దారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయని జాతీయ , ప్రాంతీయ కార్మిక సంఘాలను రాబోయే సింగరేణి ఎన్నికలల్లో చిత్తు చిత్తుగా ఓడిస్తామని ఈ సమావేశం లో తీర్మానం చేశారు. అదే విధంగా ఈ నెల 09-09-2026 బుధవారం రోజున నస్పూర్ లోని సింగరేణి ఫంక్షన్ హాల్ లో జరగనున్న విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో బొగ్గు పెన్షన్ దారులు ఎదురుకునే సమస్యల పైన వాటి పరిష్కారానికి పలు తీర్మనాలు చేసి పోరాట రూపాలను నిర్ణయించుకోవడం జరుగుతుందని ఈ సమావేశంలో నాయకలు పేర్కొన్నారు. 09 తారీఖు న ఉదయం 09 గంటల నుండి జరిగే విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ మహా సమ్మేళనాన్ని జయప్రదం చేయాల్సిందిగా విశ్రాంత ఉద్యోగులను కోరినారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య,గౌరవ అధ్యక్షులు రాళ్ళబండి రాజన్న, ఉపాధ్యక్షులు ఎన్ సదాశివ చారి , ప్రధాన కార్యదర్శి పూదరి నర్సయ్య, సలహాదారుడు హనుమంత రావు,నాయకులు ఇరుకుళ్ల జనార్దన్ , సంగెం రాంచందర్,బి జ్ఞాని,ఆర్ పర్వతాలు ,ఎల్ ఐ సి కాలనీ రామ్ నగర్ కు చెందిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) సెప్టెంబర్ 04**



టేకులపల్లి:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం లోని గ్రావిటీ ప్రీమియర్ స్కూల్లో శుక్రవారం ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు చిన్నారులతో కలిపి జరిపారు ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి ఏడాది శ్రావణ మాసంలో క్రిష్ణ పక్షంలో వచ్చే అష్టమి తిథి నాడు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున ప్రపంచ వ్యాప్తంగా జన్మాష్టమి లేదా గోకులాష్టమి వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు.వేణు మాధవుడు లోకానికి గురువు. గీతను బోధించి లోకంలో ఉండే ప్రతి ఒక్కరికీ దారి చూపాడు. చిన్నతనంలో కన్నయ్య అల్లరి పిల్లాడుగా.. తన చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని వివరించాడు. వెన్న దొంగగా మారి గోపికలతో పాటు అందరి మనసులను దోచుకున్నాడు. అంతేకాదు గోప బాలకుడిగా, సోదరునిగా, అసురసంహారిగా, ధర్మ సంరక్షకుడిగా ఎన్నో పాత్రలు పోషించాడు. కన్నయ్య ఎన్ని పాత్రలు పోషించినా అంతా లోక కళ్యాణం కోసమే. అందుకే కన్నయ్యను అందరు బాగా ఇష్టపడతారు. అందుకే కృష్ణాష్టమి వస్తోందంటే చాలు.. దేశవ్యాప్తంగా సందడి నెలకొంటుంది. ఈ పవిత్రమైన రోజున చిన్నారులను కన్నయ్య రూపంలో అలంకరించి పూజిస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించిన వారికి కోరిన కోరికలన్నీ నెరవేరుతాయని నమ్ముతారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బోడ పుణ్య నాయక్, ఉపాధ్యాయులు గంగా , భవాని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈ వి ఎం గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 4**



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల ఈ వి ఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలి

- గోలేటిలో వాల్ పోస్టర్లు, కరపత్రాల ఆవిష్కరణ

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 4**




గోలేటి : కరీంనగర్‌లోని పద్మనాయక కళ్యాణ మండపంలో సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో నిర్వహించనున్న ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నాయకులు పిలుపునిచ్చారు. మహాసభల ప్రచారంలో భాగంగా గోలేటి బ్రాంచ్ కార్యదర్శి ఎస్. తిరుపతి ఆధ్వర్యంలో శుక్రవారం వాల్ పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. 1920లో ఏర్పడిన ఏఐటీయూసీ దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాల సాధనలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ప్రస్తుతం కార్మికులు ఉద్యోగ భద్రత లేకపోవడం, పెరుగుతున్న పని ఒత్తిడి, కనీస వేతనాల అమలులో నిర్లక్ష్యం వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల పరిరక్షణతో పాటు భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించేందుకు రాష్ట్ర మహాసభలు కీలక వేదికగా నిలుస్తాయని అన్నారు. సింగరేణి కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు తమ సహాయ సహకారాలు అందించి రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ యూనియన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బి. జగ్గయ్య, జూపాక రాజేష్, మారం శ్రీనివాస్, ఎం.ఎ. సామి, సురేష్ కోరి, యూనియన్ నాయకులు కందుల మల్లేష్, నరేష్, దిలీప్, ఎం.డి. షకీల్, ఆవుల మల్లేష్, ఎల్లా రమేష్, రామ్మూర్తి, ఏఐటీయూసీ కాంటాక్ట్ కార్మిక సంఘం సహాయ కార్యదర్శి సాగర్ గౌడ్, పరికిపండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## జుక్కల్ చౌరస్తా బస్సు ప్రమాద బాధితులకు మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పరామర్శ

**జుక్కల్, సెప్టెంబర్ 4 ( ప్రజాతీర్పు ):**

జుక్కల్ చౌరస్తాలో జరిగిన బస్సు ప్రమాదంలో గాయాలపాలైన క్షతగాత్రులను మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే శుక్రవారం బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ మృతి చెందడం పట్ల హన్మంత్ షిండే తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని కోరారు. బాధితులకు అవసరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## శ్రీ సంతోషి మాత ఉద్యాపన పూజా మహోత్సవం

**(వినోద్, ప్రజా తీర్పు,మల్కాజ్‌గిరి, మేడ్చల్ జిల్లా) సెప్టెంబర్ 04**



నాల్గోవ శ్రావణ శుక్రవారం సందర్భంగా ఓల్డ్ మల్కాజ్‌గిరి శ్రీ సంతోషి మాత దేవాలయంలో అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో 'ఓడి బియ్యం' సమర్పించడం జరిగింది. శ్రీ సంతోషి మాత ఉద్యాపన పూజా కార్యక్రమాలలో భాగంగా భక్తులు పెద్ద ఎత్తున ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మాజుల, జగదీష్ గౌడ్‌లతో పాటు ఓల్డ్ మల్కాజ్‌గిరి స్థానిక వాసులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



## నిజాంసాగర్ మాల సంఘం మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**నిజాంసాగర్, సెప్టెంబర్ 4( ప్రజాతీర్పు ):**

నిజాంసాగర్ మండల కేంద్రంలో మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ ఆధ్వర్యంలో మాల సంఘం నిజాంసాగర్ మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గైని సాయిలు, ప్రధాన కార్యదర్శిగా గైని రాములు, ఉపాధ్యక్షుడిగా సాయి బాబు, కోశాధికారిగా సాయిరాం ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా నగేష్, విట్టల్, కిష్టయ్య, శివరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అయ్యాల సంతోష్ మాట్లాడుతూ..... మాలల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. విద్య, ఉద్యోగాల్లో అమలవుతున్న రోస్టర్ విధానం కారణంగా మాల విద్యార్థులు, నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, రోస్టర్ విధానాన్ని పూర్తిగా మార్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల సంఘం నాయకులు గైని లింగం, సామెల్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.




## రెడీమిక్స్ కార్మికునికి రావలసిన వేతనం ఇప్పించిన

- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**షాపూర్, సెప్టెంబర్ 4,ప్రజా తీర్పు**

గచ్చిబౌలి ఇండస్ట్రీ ఏరియా లో రెడీమిక్స్ కంపెనీలో కార్మికుడు దిగంబర్ గత రెండు సంవత్సరాల నుంచి పనిచేయడం జరుగుతుంది... కార్మికునికి రెండు నెలల వేతనం ఇవ్వకుండా రెడీమిక్స్ కంపెనీ ఓనర్ ఇబ్బంది పెట్టడం జరిగింది...రెడీమిక్స్ ఆ కార్మికునికి గత రెండు నెలల వేతనం మొత్తం మూడు నెలల, వేత్తనం రావాల్సి ఉండగా డబ్బులు ఇవ్వకుండా, ఏదో రకంగా నిర్లక్ష్యం చేస్తూ కార్మికుడు దిగంబర్ నీ ఇబ్బంది పెడుతూ పంపించేవాడు, ఆ కార్మికునికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని తోటి డ్రైవర్ల ద్వారా తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి అతని గురించి తెలుసుకొని రవి కార్యాలయం వద్దకు వెళ్లి కార్మికునికి జరిగిన అన్యాయం చెప్పుకున్నారు.. ఆ తర్వాత వెంటనే స్పందించిన, రవి హుటాహుటిన,రెడీమిక్స్ కంపెనీ వద్దకు వెళ్లి కార్మికునికి రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించి, రెండు నెలల వేతనం ఇప్పించడం జరిగింది... కార్మికుడు దిగంబర్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి మా తరపున, మా కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, జగన్, సుదర్శన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు..



## హనుమాన్-సంతోషిమాత ఆలయ పునర్నిర్మాణానికి సహకరిస్తా : వెలిచాల

**కరీంనగర్, సెప్టెంబర్ 4 ( ప్రజా తీర్పు )**

నగరంలోని జ్యోతినగర్‌లో గల హనుమాన్--సంతోషిమాత ఆలయాన్ని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్‌రావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజేందర్‌రావుతో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు రాజేందర్‌రావును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంతోషిమాత ఆలయ పునర్నిర్మాణానికి సంబంధించిన కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఆలయ పునర్నిర్మాణానికి తనవంతు సహకారం అందించడంతో పాటు అవసరమైన కృషి చేస్తానని రాజేందర్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, కార్పొరేటర్ పడాల శ్రీజ అజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ధర్మారం వెంకటస్వామి, మాజీ కార్పొరేటర్ వాల రమణారావు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్సీ ఎల్ రమణ జన్మదిన వేడుకలు

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 4.**

శాసనమండలి బి ఆర్ ఎస్ పార్టీ ఉపనేత, ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్. రమణ 65వ జన్మదినాన్ని పురస్కరించుకొని, జగిత్యాల పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు.కళాశాల యూనియన్ ప్రెసిడెంట్ స్థాయి నుండి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ, ఎమ్మెల్యే, ఖాదీ బోర్డు చైర్మన్ మరియు రాష్ట్ర మంత్రిగా ప్రజాసేవలో తనదైన ముద్ర వేసిన ఎల్. రమణ నాయకత్వాన్ని ఈ సందర్భంగా పార్టీ నాయకులు కొనియాడారు. క్యాంప్ కార్యాలయంలో పట్టణ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తమ ప్రియతమ నేత నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని బిఆర్ఎస్ శ్రేణులు ఆకాంక్షించాయి. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు ఎమ్మెల్సీ రమణ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రావణ శుక్రవారం మహిళల కుంకుమ పూజ, లలితా సహస్రనామ పారాయణం...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) సెప్టెంబర్ 4.**

జగిత్యాల పట్టణంలోని పురానిపేట శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం శ్రావణ శుక్రవారం సందర్భంగా భక్తిభావంతో పులకించింది. ఉదయం నుంచే మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారి కరుణ కోసం సామూహిక కుంకుమ పూజ నిర్వహించారు. అనంతరం లలితా సహస్రనామ పారాయణంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. భక్తిగీతాలాపనల మధ్య భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు కొత్త ప్రతాప్ మాట్లాడుతూ, శ్రావణ మాసంలో అమ్మవారిని పూజించడం వల్ల సకల శుభాలు కలుగుతాయని, కుంకుమ పూజ ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక అని అన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తులందరి సహకారం అవసరమని కోరారు. నల్మాస్ గంగాధర్ మాట్లాడుతూ, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను, భక్తిభావాన్ని పెంపొందిస్తాయని, ప్రతి ఏడాది శ్రావణ మాసంలో ఈ పూజలను మరింత వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కొయ్యడ రమేష్, అవారి కైలాసం, ఉప్పుగండ్ల రవీందర్, బట్టు సుజాత, చెట్ల జానకి, శ్రీదేవి, ఆలయ అర్చకులు మామిడి రాము తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలలో భక్తి గీతాలేనే ప్రసారం చేయాలి

- గణపయ్య నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమా లలో డీజే (సౌండ్ సిస్టం) లను నిషేధించాలి..
- పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు పురోహితులు.

**(భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భూక్య సందీప్, ప్రజాతీర్పు ప్రతినిధి)**



సనాతన హిందూ ధర్మాన్ని అనుసరిస్తూ హిందువులు సాంప్రాయబద్ధంగా అత్యంత వైభవంగా జరుపుకునే తొలి పండుగ వినాయక చవితి.హిందువుల ఆరాధ్య దైవం ధనిక,పేద కులాలకు అతీతంగా అన్ని వర్గాల వాళ్లు ఎంతో భక్తితో పట్టణాలు,గ్రామాలు,పల్లెలు,వీధి వీధు లలో నవరాత్రులు (తొమ్మిది) రాత్రులు,ఏకదశ రాత్రులు (పదకొండు)రోజులపాటు జరుపుకునే వినాయక చవితి సంబరాలలో నిత్యం మైకు లలో సినిమా పాటలకు,వికృతమైన పాటలకు తావివ్వకుండా ఉత్సవాలు ముగి సేంత వరకు నిత్యం భక్తి గీతాలానే ఆలపించి (వాడాలి) హిందూ తత్వాన్ని,భక్తిని తెలియజేయాలని పందిళ్ళపల్లి వెంకటేశ్వర్లు పురోహితులు అన్నా రు.గణేష్ నవరాత్రి మండపాలలో నిత్యం మైకు లలో ఉత్సవాలు ముగిసేంతవరకు నిత్యం పూజ కార్యక్రమాలు ముగిసిన తదుపరి మైకు, సౌండ్ బాక్స్ ల ద్వారా భక్తి గీతాలు, ప్రవచనా లు,పురాణాలు భక్తులకు వినసొంపుగా ఉండే విధంగా సౌండ్ తక్కువతో వినిపించాలని, గణేష్ నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమంలో సౌండ్ సిస్టం (డీజేల ను) నిషేధించి ప్రజలలో భక్తిని పెంపొందించే విధంగా భజనలు,కోలా టాలు నృత్యాలతో ఊరేగింపు కార్యక్రమాలు జరిపి రాబోయే తరాలకు మంచి సందేశాలను అందించాలని అధికారులను కోరుతున్నారు.

# వాహనదారులకు ఊరట





తీగలగుట్టపల్లి ఆర్వోబీ వద్ద తారు రోడ్డు నిర్మాణం

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) సెప్టెంబర్ 04**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవ ఫలించింది. కరీంనగర్ లోని తీగలగుట్టపల్లి వద్ద ఆర్వోబీ నిర్మాణంలో తీవ్రమైన జాప్యం జరుగుతుండటం, ఈ ఆర్వోబీ నిర్మాణం పూర్తి విషయంలో 2028 వరకు కాంట్రాక్టర్ కు గడువు ఉండటంతో అటువైపుగా వెళ్లే వాహనదారులు గత కొంతకాలంగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆర్వోబీ వద్ద వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా తారు రోడ్డును నిర్మించాలని స్థానిక ప్రజలు ఎప్పటి నుండో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో అటువైపు వెళ్లే వాహనదారుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవ తీసుకుని మున్సిపల్ నిధులతో ఆర్వోబీ వద్ద రోడ్డును యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులను సూచించారు. కేంద్ర మంత్రి సూచన మేరకు మేయర్ కొలగాని శ్రీనివాస్ రూ.28 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో యుద్ధ ప్రాతిపదికన రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణంతో అటువైపు వెళ్లే వాహనదారులకు కొంత ఉపశమనం కలగనుంది. మరోవైపు తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణంలో గత బీఆర్ఎస్ పాలనలో తీవ్ర జాప్యం జరిగింది. నిధుల కేటాయింపులో కేంద్ర, రాష్ట్రాల వాటా ఉన్నప్పటికీ నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం తన వాటా నిధులను చెల్లించలేదు. అయినప్పటికీ నాడు బండి సంజయ్ చొరవ తీసుకుని కేంద్రాన్ని ఒప్పించి ఆర్వోబీ నిర్మాణానికయ్యే రూ.156 కోట్ల మొత్తాన్ని కేంద్రం నుండి మంజూరు చేయించారు. ఆ తరువాత భూసేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అయినప్పటికీ, ఈ విషయంలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. ఆ తరువాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భూసేకరణను వేగవంతం చేసింది. మరోవైపు ఆర్వోబీ నిర్మాణానికి సంబంధించి 2028 వరకు గడువు ఉండటంతో సదరు కాంట్రాక్టర్ సైతం నత్తనడకన ఆర్వోబీ నిర్మాణ పనులను కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో అటువైపు వెళ్లే వాహనదారులు ఇబ్బందులకు తాత్కాలికంగా ఉపశమనం కలిగించేందుకు ఆ ప్రాంతంలో రోడ్డును నిర్మించడం గమనార్హం.

## ఘనంగా 1000 రోజుల ప్రజా పాలన సంబరాలు

కాంగ్రెస్ శ్రేణుల భారీ ర్యాలీ

**కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 4 (ప్రజా తీర్పు):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో 1000 రోజుల ప్రజా పాలన సంబరాలను శుక్రవారం కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. నగరంలోని ప్రధాన వీధుల గుండా భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ఇందిరా చౌక్ నుండి ప్రారంభమై రాజీవ్ చౌక్, గాంధీ చౌక్, బాబు జగ్జీవన్ రావ్ చౌక్ మీదుగా అంబేద్కర్ చౌక్ వరకు సాగింది. కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు పేదలకు అందుతున్నాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 75 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ వంటి పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతి పథకం పారదర్శకంగా, అర్హులైన ప్రతి ఒక్కరికీ నేరుగా చేరుతోందని తెలిపారు. గత పాలనలో మాదిరిగా ఫామ్ హౌస్ పాలన కాదని, ఇది ప్రజల గడప వద్ద పాలన అన్నారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, చేయూత వంటి పథకాలతో ప్రతి ఇంట్లో వెలుగులు నింపామని, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు వెలిచాల రాజేందర్ రావు, ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి, పురుమల్ల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఆకుల నర్సయ్య, నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి, ఎండి తాజ్, శ్రావణ్ నాయక్, వరాల నర్సింగం, సిహెచ్. బుచ్చి రెడ్డి, కాంతాల జగన్ రెడ్డి, పడాల అజయ్ గౌడ్, వెన్నం రజిత రెడ్డి, మునిగంటి అనిల్, రేగొండ సందీప్, ఇమ్రాన్, వంగల విద్యాసాగర్, మూల కృష్ణారెడ్డి, పర్వత మల్లేశం, మడుపు మోహన్, కామ్ రెడ్డి రామ్ రెడ్డి, సాయిని తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



## పేదల సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా పాలన లక్ష్యం

- కొత్తపేట లో ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశంలో మంత్రి అడ్లూరి

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) సెప్టెంబర్ 04:**

పేదవారి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనతోనే సాధ్యమైందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఎండపల్లి మండలం లోని కొత్తపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి మంత్రి లక్ష్మణ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. నూతన ఇంటిలో అడుగుపెట్టిన లబ్ధిదారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు న్యాతరి అనూష- రమేష్ దంపతులు మంత్రి లక్ష్మణ్ కుమార్, గ్రామ సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి లను శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇంచార్జి చైర్మన్ గోల్ల తిరుపతి, ఏఎంసీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, పడకల్ సర్పంచ్ బెద్దల ప్రవీణ్, న్యాతరి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## రాత్రివేళ మహిళలకు భద్రత కరువు.. టీ--టిఫిన్ సెంటర్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి!

**(ఇమ్రాన్ జోహ్రా, కరీంనగర్, ప్రజా తీర్పు) సెప్టెంబర్ 4**

కరీంనగర్ నగరంలోని ప్రధాన ప్రాంతాల్లో రాత్రివేళ టీ--టిఫిన్స్, స్నాక్స్ సెంటర్ల వద్ద మహిళలు, కుటుంబాలకు భద్రత లేకుండా పోతోందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి వరకు హోటళ్ల వద్ద పెద్ద సంఖ్యలో జనం గుమిగూడుతుండటంతో మహిళలు, కుటుంబాలతో వచ్చే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంటున్నారు. రాత్రివేళ చిన్నపిల్లలు, వృద్ధులు, ఉద్యోగులు, విద్యార్థులు సైతం టీ దుకాణాల వద్దకు వస్తుండగా, రోడ్లపై విచ్చలవిడిగా వాహనాలు నిలిపివేయడం, గుంపులు చేరడంతో ట్రాఫిక్ సమస్యలు కూడా తీవ్రంగా మారుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో ధూమపానం, అసభ్య ప్రవర్తన వంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఏదీ?**

అర్ధరాత్రి వరకు వ్యాపారాలు కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. మహిళలు, కుటుంబాల భద్రత కోసం రాత్రివేళ టీ--టిఫిన్, స్నాక్స్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**ప్రజల ప్రధాన డిమాండ్లు**

రాత్రివేళ టీ--టిఫిన్ సెంటర్ల వద్ద పోలీస్ పహారా పెంచాలి. ధూమపానం, అసభ్య ప్రవర్తనపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రధాన హోటళ్లు, టిఫిన్ సెంటర్ల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. రోడ్లపై వాహనాల పార్కింగ్‌ను నియంత్రించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి. మహిళలు, కుటుంబాలకు సురక్షిత వాతావరణం కల్పించాలి. "మహిళల భద్రత విషయంలో నిర్లక్ష్యం వద్దు.. అధికారులు వెంటనే స్పందించి అవసరమైన చర్యలు తీసుకోవాలి" అని స్థానికులు కోరుతున్నారు.

## కరీంనగర్- చొప్పదండి వాహనదారులకు ఊరట

- కేంద్ర మంత్రి బండి సంజయ్ చొరవతో

తీగలగుట్టపల్లి ఆర్వోబీ వద్ద తారు రోడ్డు నిర్మాణం

**కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 4 (ప్రజా తీర్పు)**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవ ఫలించింది. కరీంనగర్ లోని తీగలగుట్టపల్లి వద్ద ఆర్వోబీ నిర్మాణంలో తీవ్రమైన జాప్యం జరుగుతుండటం, ఈ ఆర్వోబీ నిర్మాణం పూర్తి విషయంలో 2028 వరకు కాంట్రాక్టర్ కు గడువు ఉండటంతో అటువైపుగా వెళ్లే వాహనదారులు గత కొంతకాలంగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆర్వోబీ వద్ద వాహన రాకపోకలకు ఇబ్బంది లేకుండా తారు రోడ్డును నిర్మించాలని స్థానిక ప్రజలు ఎప్పటి నుండో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అయినప్పటికీ ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో అటువైపు వెళ్లే వాహనదారుల కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవ తీసుకుని మున్సిపల్ నిధులతో ఆర్వోబీ వద్ద రోడ్డును యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులకు సూచించారు. కేంద్ర మంత్రి సూచన మేరకు మేయర్ కొలగాని శ్రీనివాస్ 28 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో యుద్ధ ప్రాతిపదికన రోడ్డును నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణంతో అటువైపు వెళ్లే వాహనదారులకు కొంత ఉపశమనం కలగనుంది.

## జుక్కల్ చౌరస్తా బస్సు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

**బిచ్కుంద/ సెప్టెంబర్ 04( ప్రజా తీర్పు)**

జుక్కల్ చౌరస్తాలో జరిగిన బస్సు ప్రమాదంలో 14 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ మృతి చెందగా, మరో 13 మంది గాయపడ్డారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే జుక్కల్ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావు బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులను కలిసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు, వైద్యులను చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన వారిలో ఒకరికి తలకు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన క్షతగాత్రులకు బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు వైద్యాధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.



# కృష్ణాష్టమి సందర్భంగా శ్రీ చక్ర లలిత త్రిపుర సుందరి అమ్మవారి హోమం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 4**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 2వ వార్డు శివాలయంలో కృష్టాష్టమి సందర్భంగా కృష్టాష్టమి విశిష్టత గురించి అర్చకులు ఏడెల్లి శివశంకర వరప్రసాద్ మాట్లాడుతూ రాత్రి ఇద్దరి జననం శ్రీమహావిష్ణువు దేవకి అష్టమ గర్భంగా శ్రావణ బహుళ అష్టమి కృష్ణాష్టమి నాడు అర్ధరాత్రి కృష్ణుడిగా జన్మిస్తాడు. అదే సమయంలో, విష్ణువు ఆదేశం ప్రకారం రేపల్లెలోని నందుడి భార్య అయిన యశోద గర్భంలో యోగమాయ మహాశక్తి అంశతో,జన్మిస్తుంది. శిశువుల మార్పిడి మహావిష్ణువు మాయ వల్ల చెరసాల తలుపులు తెరుచుకుంటాయి, కావలివారు నిద్రపోతారు. వసుదేవుడు కృష్ణ పరమాత్ముడిని బుట్టలో పెట్టుకుని, యమునా నదిని దాటి రేపల్లెకు చేరుకుంటాడు. అక్కడ నిద్రిస్తున్న యశోద పక్కన కృష్ణుడిని పడుకోబెట్టి, ఆమెకు పుట్టిన ఆడపిల్లను యోగమాయను తీసుకుని తిరిగి మథుర చెరసాలకు వస్తాడు. వసుదేవుడు రాగానే తలుపులు మూసుకుంటాయి, ఆ పిల్ల ఏడవడం,ప్రారంభిస్తుంది. కంసుడికి హెచ్చరికఆడపిల్ల ఏడుపు విన్న కంసుడు చెరసాలకు పరిగెత్తుకుంటూ వస్తాడు. దేవకి, వసుదేవులు ఎంత బతిమాలినా వినకుండా, ఆ ఎనిమిదో సంతానాన్ని చంపడానికి ఆమె కాళ్లు పట్టుకుని బండకేసి కొట్టబోతాడు.కానీ ఆ శిశువు కంసుడి చేతుల్లోంచి జారి ఆకాశంలోకి లేచి, అష్టభుజాలతో, ఆయుధాలు ధరించిన మహాశక్తిగా యోగమాయగా ప్రత్యక్షమవుతుంది. ఆమె కంసుడిని చూసి బిగ్గరగా నవ్వి, ఓరి మూర్ఖుడా! నన్ను చంపడం నీవల్ల కాదు. నిన్ను సంహరించేవాడు ఇప్పటికే భూమిపై జన్మించాడు. ఆయన రేపల్లెలో పెరుగుతున్నాడు" అని హెచ్చరించి అంతర్ధానమవుతుంది. ఆ తర్వాత యోగమాయ వింధ్య పర్వతాలలో వింధ్యవాసినిగా కొలువైంది. అమ్మవారు పుట్టిన సందర్భంగా ఈ రోజు హోమం పెట్టుకున్నాం పాల్గొన్నావారు అష్ట దరిద్రలు, అష్ట కష్టాలు తొలిగి. అష్ట ఐశ్వర్యాలు, అష్ట దిప్పలకులు, అష్ట గణపతులు, అష్ట భైరవులు, అష్ట లక్ష్మీలు కరుణ కటాక్షములు ఉంటాయి



## సెప్టెంబర్ 7న ఖమ్మం వీఎచ్పీఎస్ జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**సిద్దిపేట, సెప్టెంబర్ 4: (ప్రజా తీర్పు )**

పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వీఎచ్పీఎస్ సిద్దిపేట జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం శుక్రవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో జిల్లా ఇన్‌చార్జి ముక్కపల్లి కనకరాజు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా కో-ఇన్‌చార్జి మల్లిగారి యాదగిరి మాదిగ, వీఎచ్పీఎస్ జాతీయ నాయకులు దండు శంకర్, ఎంఆర్పీఎస్ సిద్దిపేట జిల్లా కన్వీనర్ ముక్కపల్లి రాజు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 7న ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న వీఎచ్పీఎస్ జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఖమ్మం తరలివెళ్లి జాతీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సామాజిక ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు, వీఎచ్పీఎస్‌ను గ్రామస్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి వరకు విస్తరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంఆర్పీఎస్ సిద్దిపేట నియోజకవర్గ ఇన్‌చార్జి జేరిపోతుల లక్ష్మణ్, వీఎచ్పీఎస్ రాష్ట్ర నాయకులు సమ్మయ్య, కేమ్మసారం అశోక్, యాదగిరి, శ్రీనివాస్, దేవదానం, రాజిరెడ్డి, పిడిశెట్టి నారాయణ, రాజేశ్వర్‌రావు, పుష్పమ్మ, సురేష్, కనకరాజు, జంగారెడ్డి, స్వామి, రాజేష్, అరుణ్, రాంచంద్రం, అంజిరెడ్డి, చంద్రయ్య, బూరుగుపల్లి స్వామితో పాటు సిద్దిపేట జిల్లా వీఎచ్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## గీతామందిర్‌లో మహిళల గోపూజలు

**హుస్నాబాద్ సెప్టెంబర్ 04 రవీందర్ ప్రజా తీర్పు**



హుస్నాబాద్ పట్టణంలోని గీతామందిర్ లో గోకులాష్టమి (శ్రీకృష్ణాష్టమి) సందర్భంగా మహిళలు గోపూజలు నిర్వహించారు. గోమాతకు చీర, ఒడి బియ్యం సమర్పించి, వివిధ రకాల పండ్లు, గోగ్రాసాన్ని నైవేద్యంగా అందించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ రోజు నుంచి వచ్చే ఏడాది శ్రీకృష్ణాష్టమి వరకు ప్రతి అష్టమి రోజున గోపూజలు నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వాహకురాలు మాడిశెట్టి హేమలత తెలిపారు.



## ధర్మం కోసం నిలబడడమే శ్రీకృష్ణతత్వం

### మాజీ చేరపర్సన్ కడవేర్గుమంజుల రాజనర్సు

**సిద్దిపేట 04సెప్టెంబర్,, (ప్రజా తీర్పు )**

బాలకృష్ణుడిగా గోపాలకృష్ణుడి లీలలు గొప్పవని, కృష్ణుడి మార్గంలో అందరు నడవాలని సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సు అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు మామిళ్ళ ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో రంగదాంపల్లి యాదవ సంఘంలో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలలో ప్రముఖ బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం, పద్య కవి కాల్వ రాజయ్య సంపాదకీయంలో వెలువడిన కృష్ణం వందే జగద్గురుమ్ పుస్తకం మరియు ఉండ్రాళ్ళ రాజేశం రచించిన కృష్ణా! కృష్ణా! పాటను ఆవిష్కరించారు. అలాగే కృష్ణ పూజ చేసి, ఉట్టి కొట్టి అలరించారు. కార్యక్రమంలో రాజనర్సు మాట్లాడుతూ ధర్మం కోసం రాజీ పడకుండా నిలబడి విజయతీరాలకు చేర్చడమే శ్రీకృష్ణుని తత్వమని భారత చరిత్రలో యాదవుల కీర్తి శ్రీకృష్ణుడి అవతారంతో మరింత ఖ్యాతిగాంచిందని అన్నారు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచపోయిన శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడు తత్వబోధ ద్వారా ప్రపంచాన్ని సన్మార్గంలో నడిపే మార్గదర్శనం చేశాడని మనము ఆ సన్మార్గంలో నడిచి సత్యవాక్ పాలకులుగా ఎదగాలని సమాజ హితమే జాతి హితంగా భావించి జ్ఞానాన్ని ప్రేమను పంచి సర్వజనహితులుగా పేరుగాంచాలని ఆకాంక్షించారు , కృష్ణుడి ధర్మ బాటలో యాదవ జాతి నడవాలన్నారు. అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మామిండ్ల ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ కృష్ణుడు నడిచిన ధర్మ నీతి మార్గంలో యాదవులు నడవాలన్నారు. ప్రముఖ వైద్యులు మురళీకృష్ణ మాట్లాడుతూ కృష్ణ తత్వమే జగత్ రక్షణ అన్నారు. కొమురవెల్లి దేవస్థాన పూర్వ చైర్మన్ దువ్వాల మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రతి యాదవుల ఇండలో కృష్ణ లీలలు కనిపిస్తాయని, చిన్నారులంతా గోపాలులన్నారు. కవి రచయిత ఉండ్రాళ్ళ రాజేశం మాట్లాడుతూ జగద్గురువు శ్రీకృష్ణుడు చూపిన మార్గం యాదవ జాతికి బీజమని, కృష్ణ చరితంపై ప్రతి సంవత్సరం పుస్తకాలు తీసుకురావడం సంతోషఅన్నారు. కార్యక్రమంలో బొల్లు రాముయాదవ్ , తిరుమల్ రెడ్డి, ప్రభాకర్ వర్మ, అరవింద్ రెడ్డి ముత్యాల కనకయ్య బైరి రాములు, దాసరిశ్రీనివాస్, రాగం రాగంసాయి, జంపెల్లి గిరి, దాసరిరాజు, కుక్కల తిరుపతి, గౌర్రెమల్లికార్జున్, తలారిచంద్రశేఖర్, సంద బోయిన నాగరాజు, రాము, పరశురాములు, ఓజయ్య, మల్లేశం, ముల్కల కుంటయ్య గుండెల్ని వేణు చింతల శ్రీనివాస్ గంధం రాజు చింతల మల్లేశం జక్కుల రాజేశం పయ్యావుల రాములు యాదవ్ సత్యలక్ష్మి కాటుక నరసింహులు బైరి అనిల్ గొల్లరాజేశ్వర్ వేల్పుల అర్జున్ బొల్లు తిరుపతి పేరబోయిన శ్రీకాంత్ చింతల బాలనర్సు పాల్గొన్నారు.

## అక్రమంగా అవులను తరలిస్తున్న వాహనాలను పట్టుకున్న టాస్క్ ఫోర్స్ నార్కో టిక్ టీమ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) సెప్టెంబర్ 4**



రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,టాస్క్‌ఫోర్స్ ఏసీపీ శ్రీనివాస్ రావు నేతృత్వంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్/నార్కోటిక్ టీమ్ సిబ్బంది అక్రమంగా పశువుల తరలింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించారు. కౌటాల నుంచి జగిత్యాల జిల్లా రాజారాంపల్లి మార్కెట్‌కు పశువులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో, మందమర్రి టోల్‌ప్లాజా వద్ద టాస్క్‌ఫోర్స్/నార్కోటిక్ టీమ్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులతో వెళ్తున్న 3 మహీంద్రా క్యాంపర్ వాహనాలను అడ్డుకుని తనిఖీ చేయగా,వాటిలో 13 ఆవులు,17 దూడలు కలిపి మొత్తం 30 పశువులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురు డ్రైవర్లు,4 మంది సహాయకులు కలిపి మొత్తం 7 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 3 మహీంద్రా క్యాంపర్ వాహనాలు,4 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

పట్టుబడిన వారి వివరాలు: డ్రైవర్లు, ముగ్గురు

1.నక్క రాజ్‌కుమార్, తండ్రి రాజయ్య, వయస్సు 26 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా. 2.షేక్ అహ్మద్, తండ్రి రహీమతుల్లా, వయస్సు 36 సంవత్సరాలు, డ్రైవర్, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా. 3.సుంకె కుమార్, తండ్రి రాజమల్లు, వయస్సు 37 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా.

హెల్పర్స్ --నలుగురు

4.షేక్ షఫీ, తండ్రి రతీక్, వయస్సు 28 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా. 5.షేక్ షాహీద్, తండ్రి ఇస్మాయిల్, వయస్సు 21 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా. 6.ఒరగంటి రాజ్‌కుమార్, తండ్రి ఎల్లయ్య, వయస్సు 26 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా. 7.తాండ్ర శ్రీనివాస్, తండ్రి చిన్న రాజన్న, వయస్సు 39 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా. తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో.. అదేవిధంగా,బెజ్జూర్ గ్రామం నుంచి జగిత్యాల జిల్లా రాజారాంపల్లి మార్కెట్‌కు పశువులను అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ బృందం తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలోని తాళ్లగురిజాల గ్రామంలో దాడి నిర్వహించింది. ఈ సందర్భంగా పశువులతో వెళ్తున్న 2 మహీంద్రా క్యాంపర్ వాహనాలను అడ్డుకుని తనిఖీ చేయగా,వాటిలో 20 ఆవులు,7 దూడలు కలిపి మొత్తం 27 పశువులు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు డ్రైవర్లు,ఇద్దరు సహాయకులు కలిపి మొత్తం నలుగురు ని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుంచి రెండు మహీంద్రా క్యాంపర్ వాహనాలు,2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

పట్టుబడిన వారి వివరాలు: డ్రైవర్లు, ఇద్దరు

1.ఎస్‌కే అయూబ్, తండ్రి అబ్బాస్, వయస్సు 30 సంవత్సరాలు, డ్రైవర్, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా. 2.ఎస్‌కే ఇర్ఫాన్, తండ్రి గౌస్, వయస్సు 30 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా.

హెల్పర్స్ --ఇద్దరు

3.సయ్యద్ ఇర్ఫాన్, తండ్రి అబు, వయస్సు 35 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా. 4.సయ్యద్ ఫర్హాన్, తండ్రి గౌస్, వయస్సు 30 సంవత్సరాలు, చిల్వకోడూర్ గ్రామం, గొల్లపల్లి మండలం, జగిత్యాల జిల్లా. రెండు వేర్వేరు ఘటనల్లో కలిపి 57 పశువులు,5 మహీంద్రా క్యాంపర్ వాహనాలు,6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అలాగే మొత్తం 11 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన నిందితులపై సంబంధిత పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం నిందితులు, స్వాధీనం చేసుకున్న వాహనాలు,మొబైల్ ఫోన్లు మరియు పశువులను సంబంధిత పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలకు అప్పగించారు.



## ఏఐకేఎంఎస్ రాష్ట్ర 9వ మహాసభలను జయప్రదం చేయండి

- అచ్చలాపూర్‌లో పోస్టర్ ఆవిష్కరణ.. గ్రామంలో విస్తృత ప్రచారం

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) సెప్టెంబర్ 4**

తాండూర్ మండలం అచ్చలాపూర్ గ్రామంలో అఖిల భారత క్రాంతికారి కిసాన్ సభ (ఏఐకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభల పోస్టర్‌ను శుక్రవారం ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం సంఘం నాయకులు, కార్యకర్తలు గ్రామంలో కరపత్రాలను పంపిణీ చేస్తూ మహాసభలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 8, 9 తేదీల్లో మంచిర్యాలలోని శ్రీనివాస గార్డెన్‌లో ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర 9వ మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతాంగ సమస్యలపై చర్చించి, వాటి పరిష్కారానికి భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకు ఈ మహాసభలు కీలకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని రైతులు, కార్మికులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని రత్నం తిరుపతి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చెంగిచెర్లలో చైన్ స్నాచింగ్ కేసు 20 గంటల్లో ఛేదనం - ఇద్దరు అరెస్ట్

**మేడిపల్లి, సెప్టెంబర్ 4. ( ప్రజాతీర్పు )**

మేడిపల్లి: చెంగిచెర్ల పరిధిలో జరిగిన చైన్ స్నాచింగ్ కేసును మేడిపల్లి పోలీసులు కేవలం 20 గంటల్లోనే ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి మూడు తులాల బంగారు పుస్తెలతాడు, ఒక ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఏసీపీ మోహన్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, ఆర్థిక ఇబ్బందులతో సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో రాజమండ్రికి చెందిన కంగాల వీవీఎస్‌వీ ప్రసాద్, నర్సంపేటకు చెందిన అజ్మీర వెంకటేష్ చైన్ స్నాచింగ్‌కు పథకం రచించారు. ఓఎన్ఎన్ యాప్ ద్వారా బైక్‌ను అద్దెకు తీసుకుని పోచారం, చెంగిచెర్ల ప్రాంతాల్లో ముందస్తు రెక్కీ నిర్వహించారు. సెప్టెంబర్ 2వ తేదీ రాత్రి చెంగిచెర్ల ఆర్టీసీ కాలనీలో నడుచుకుంటూ వెళ్తున్న చల్ల భారతి (38) మెడలోని పుస్తెలతాడును వెంకటేష్ లాక్కోగా, ప్రసాద్‌తో కలిసి బైక్‌పై పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ కెమెరాలు, సాంకేతిక ఆధారాలను వినియోగించి నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. నిందితులపై గతంలో ఎలాంటి కేసులు లేవని ఏసీపీ వెల్లడించారు. వారిని కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు. కేసును వేగంగా ఛేదించిన క్రైమ్ పోలీసులను ఏసీపీ అభినందించి నగదు బహుమతి అందజేశారు.




## 420 హామీలు... 1000 రోజుల దగా పాలన - కాంగ్రెస్‌కు ప్రజలే తీర్పు:జక్క వెంకట్ రెడ్డి"

- కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యాలను ఎండగడుతూ జక్కా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో..
- వంట-వార్పు, నిరసన కార్యక్రమాలు, సదస్సులు.

**మేడిపల్లి, సెప్టెంబర్ 4. ( ప్రజాతీర్పు )**

మేడిపల్లి:పీర్జాదిగూడలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యాలపై నిరసనలు చేపట్టారు. ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. మహిళలకు ?2,500 ఆర్థిక సాయం, స్కూటీలు, పింఛన్లు వంటి హామీలు ఏమయ్యాయో చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం పిలుపు మేరకు, పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల వైఫల్యాలను ఎండగడుతూ వంట-వార్పు, నిరసన కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మహిళలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిందని, ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## గంట వర్షానికే ఢిల్లీ అతలాకుతలం

శుక్రవారం మధ్యాహ్నం ఓ గంటసేపు కురిసిన భారీ వర్షానికి దేశ రాజధాని ఢిల్లీ అతలాకుతలమైంది. దేశ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్), పశ్చిమ ఢిల్లీలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. సాగర్‌పూర్‌లోని గాంధీ మార్కెట్ సహా అనేక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నీరు చేరింది. చాలా చోట్ల నివాస కాలనీల్లోని రోడ్లు నీట మునిగి, చెరువులను తలపిస్తున్నాయి. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో భారీ వర్షపాతంపై రెడ్ వార్నింగ్ జారీచేసింది. శనివారం భారీ వర్షాలు, ఉరుములతో కూడిన తుఫానులు ఉంటాయని తెలిపింది. భారీ వర్షానికి ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో నీరు నిలిచిపోయి, విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రయాణికులు విమానాశ్రయంలోకి వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.

## టేకులపల్లి ఎంఈఓ అజ్మీర జగన్ నాయక్‌కు జిల్లా ఉత్తమ హెచ్‌ఎం అవార్డు

**(పానకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) సెప్టెంబర్ 04**



టేకులపల్లి :టేకులపల్లి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ), బోడు పిజిహెచ్ఎం అజ్మీర జగన్ నాయక్ జిల్లా స్థాయి ఉత్తమ హెచ్ఎం (ఎంఈఓ) అవార్డుకు ఎంపికయ్యారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ ఆయన ప్రతిభను గుర్తించి ఈ పురస్కారాన్ని ప్రకటించింది. గతంలో మండల నోడల్ ఆఫీసర్‌గా విజయవంతంగా బాధ్యతలు నిర్వర్తించిన జగన్ నాయక్, ప్రస్తుతం టేకులపల్లి ఎంఈఓగా సేవలందిస్తూనే జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఫైనాన్స్ ఆఫీసర్‌గా కూడా కీలక విధులు నిర్వహిస్తున్నారు. శనివారం జిల్లా కేంద్రంలో వైభవంగా జరిగే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) చేతుల మీదుగా ఆయన ఈ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోనున్నారు. విద్యా రంగానికి జగన్ నాయక్ అందిస్తున్న సేవలకు గానూ జిల్లా ఉత్తమ అవార్డు దక్కడంపట్ల ఉపాధ్యాయ లోకం, పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తీవ్ర ఆనందం వ్యక్తం చేశారు. దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు లక్ష్మ, పిఆర్‌టియు నాయకులు టి. రవీందర్, బి. రమేష్ బాబు, రమణలు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న జగన్ నాయక్‌కు ఈ పురస్కారం దక్కడం సముచితమని, ఆయన సేవలు మరింత మందికి స్ఫూర్తిదాయకమని నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



## ఇందిరా చౌక్‌లో ఘనంగా 1000 రోజుల ప్రజాపాలన సంబరాలు

- బైక్ ర్యాలీలో పాల్గొన్న సత్తు మల్లేష్

**కరీంనగర్, సెప్టెంబర్ 4, ప్రజా తీర్పు :**

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రజాపాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ నగరంలో ఘనంగా ప్రజాపాలన సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇందిరా చౌక్ నుంచి భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ బైక్ ర్యాలీలో కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్తు మల్లేష్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజాపాలన 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు కాంగ్రెస్ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బైక్ ర్యాలీని విజయవంతం చేశారు.



## భక్తిశ్రద్ధలతో కృష్ణాష్టమి వేడుకలు

- తిరుమలాపూర్ అంగన్వాడి సెంటర్లో

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్ ) సెప్టెంబర్04**

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గొల్లపెల్లి మండలంలోనిఆయా గ్రామాలలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులను కన్నయ్య గోపికల, వేషధారణలో ముస్తాబు చేశారు. కన్నయ్య, గోపికల అల్లరి చేష్టలను చూసి తల్లిదండ్రులను మురిసిపోయారు. పలు చోట్ల యువతీ యువకులు కూడళ్ల వద్ద సాంప్రదాయ దుస్తులు ధరించి వేడుకలలో పాల్గొని కేరింతలు కొడుతూ ఉత్సాహ పరిచారు. చిన్నారులు పెద్ద సంఖ్యలో.కోలాటం కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో హరే కృష్ణ రాధా కృష్ణులకు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి భక్తి శ్రద్ధలతో పంచామృత అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ హరిత ఆయా రమ్య శ్రీ తదితరులు పాల్గొన్నారు

## నీట్‌లో 469 మార్కులు.. కాకతీయ మెడికల్ కాలేజీలో మెడికల్ సీటు సాధించిన ఈదుల వేదశ్రీ

- కృషి, పట్టుదలతో మెడికల్ సీటు.. ఈదుల వేదశ్రీ ఘన విజయం

**నర్సంపేట టౌన్ సెప్టెంబర్ 4 ప్రజా తీర్పు ప్రతినిధి**



వరంగల్‌కు చెందిన ఈదుల వేదశ్రీ నీట్ పరీక్షలో 469 మార్కులు సాధించి వరంగల్‌లోని కాకతీయ వైద్య కళాశాలలో మెడికల్ సీటు సాధించి ప్రతిభ చాటింది. వేదశ్రీ తల్లి పద్మ, తండ్రి వీరస్వామి. ఆమె ప్రాథమిక విద్యను కృష్ణవేణి టాలెంట్ స్కూల్, వరంగల్లో పూర్తి చేసింది. అనంతరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నరేంద్రనగర్లో ఉన్నత విద్యను అభ్యసించింది. ఇంటర్మీడియట్ విద్యను శ్రీ చైతన్య జూనియర్ కళాశాల, బాచుపల్లిలో పూర్తి చేసిన వేదశ్రీ, వైద్య విద్యపై ఉన్న ఆసక్తి, కృషి మరియు పట్టుదలతో నీట్ పరీక్షలో 469 మార్కులు సాధించి కాకతీయ వైద్య కళాశాల, వరంగల్‌లో మెడికల్ సీటు పొందింది. ఈ సందర్భంగా వేదశ్రీను కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్నేహితులు మరియు పలువురు అభినందిస్తూ, భవిష్యత్తులో మంచి వైద్యురాలిగా ఎదిగి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) సెప్టెంబర్ 04**



మండలం రాంభద్రునిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణానికి సంబంధించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని, శ్రీ సీతారామచంద్రస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఆలయాలు మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ముందుకు వచ్చి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఆలయ నిర్మాణానికి తన వంతుగా అవసరమైన సహాయ సహకారాలను అందిస్తానని మంత్రి తెలిపారు. గ్రామంలోని ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా విరాళాలు, సహాయ సహకారాలు అందించి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణంలో భాగస్వాములైతే "ఇది మన గుడి" అనే ఆత్మీయ భావన ప్రతి ఒక్కరిలో కలుగుతుందని మంత్రి అన్నారు. గ్రామ ప్రజల ఐక్యత, భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు. శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి కృషి చేస్తున్న గ్రామ ప్రజలను, ఆలయ కమిటీ సభ్యులను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఏఎంసీ చైర్మన్, పాలకవర్గ సభ్యులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ రాజన్న ఆలయంలో అగ్నిమాపక మాక్ డ్రిల్: ప్రమాదాల నివారణపై సిబ్బందికి అవగాహన

**(నారుకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) సెప్టెంబర్ 04**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక మాక్ డ్రిల్ (అవగాహన కార్యక్రమం) నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపడుతున్న ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, భీమేశ్వర స్వామి వసతి గృహం వద్ద డీఈ రామ్ కిషన్ రావు ఆధ్వర్యంలో సిబ్బందికి ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. ఆలయంలోని లడ్డూ తయారీ కేంద్రం, నిత్యాన్నదాన సత్రం, విద్యుత్ విభాగం, ఎస్‌పీఎఫ్ (రాఖీ), హోంగార్డులు మరియు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనుకోకుండా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భక్తుల ప్రాణాలను రక్షించడంతో పాటు సిబ్బంది తమను తాము ఎలా కాపాడుకోవాలో అగ్నిమాపక అధికారులు ప్రత్యక్ష ప్రయోగాల (డెమో) ద్వారా వివరించారు. సిలిండర్ గ్యాస్ లీకై మంటలు చెలరేగినప్పుడు తడి బట్టతో లేదా కార్బన్ డయాక్సైడ్ (జూ2) సిలిండర్లతో మంటలను అదుపు చేయడం, వంట నూనె లేదా చిన్నపాటి మంటలను నిత్యం అందుబాటులో ఉండే బేకింగ్ సోడా (తినే సోడా) ఉపయోగించి ఎలా ఆర్పవచ్చో చేసి చూపించారు.

**అగ్ని ప్రమాదం జరిగినప్పుడు పాటించాల్సిన ముఖ్య సూత్రాలు**

ఆందోళన వద్దు (ఇశీత్ ్ఖుఅఇ): ప్రమాదం జరిగిన వెంటనే భయంతో పరుగులు తీయకుండా ప్రశాంతంగా ఉండాలి. భక్తులలో ఎలాంటి తొక్కిసలాట జరగకుండా ఎగ్జిట్ (బయటకు వెళ్లే) ద్వారాల వైపు వారిని నడిపించాలి. విద్యుత్, గ్యాస్ సరఫరా నిలిపివేత: ప్రమాదం గమనించిన వెంటనే ప్రధాన విద్యుత్ స్విచ్ బోర్డు (మీుఅఅ వీజదీ) మరియు గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్లను వెంటనే ఆపివేయాలి. ాూూ సూత్రం వాడకం: అగ్నిమాపక సిలిండర్ వాడేందుకు ఈ పద్ధతి పాటించాలి:ొ (ాబశ్రీశ్రీ): సేఫ్టీ పిన్‌ను లాగాలి. ాూ (ూఅఎ): మంటల పైభాగం కాకుండా, మంట పుట్టిన అడుగు భాగానికి పైపును గురిపెట్టాలి. ా (ానబవవఓవ): హ్యాండిల్‌ను నొక్కాలి.ా (ాషవవజూ): మంటలు పూర్తిగా ఆరేవరకు అటూ ఇటూ ఊపుతూ స్ప్రే చేయాలి. వంట గది/గ్యాస్ మంటలు: గ్యాస్ లేదా నూనె మంటలపై నేరుగా నీళ్లు పోయకూడదు. తడి గోనె సంచి లేదా మందపాటి దుప్పటి కప్పడం ద్వారా గాలి (ఆక్సిజన్) అందకుండా చేసి మంటలను ఆర్పవచ్చు. చిన్నపాటి నూనె మంటలపై బేకింగ్ సోడా చల్లడం ప్రభావవంతంగా పనిచేస్తుంది. పొగ నుండి రక్షణ: గదిలో దట్టమైన పొగ కమ్ముకున్నప్పుడు నేలపై పడుకుని పాకుతూ బయటకు రావాలి. ముక్కు, నోటికి తడి గుడ్డను అడ్డం పెట్టుకోవాలి. తక్షణ సమాచారం: మంటలు అదుపులోకి రాకపోతే వెంటనే డయల్ 101 (అగ్నిమాపక కేంద్రం) లేదా 112 కు సమాచారం అందించాలి.



## వేములవాడ రాజన్న క్షేత్రంలో వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**(నారుకట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) సెప్టెంబర్ 04**



వేములవాడ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. 'వసుదేవ సుతం దేవం కంస చాణూర మర్దనమ్.. దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్' అంటూ హరిహర క్షేత్రమైన వేములవాడలో ఆలయ అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో విశేష పూజలు ?తెల్లవారుజామునే మంగళవాయిద్యాలు, సుప్రభాత సేవలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ?ఆలయ ప్రాంగణంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి, శ్రీ సీతారామచంద్ర స్వామి ఉపాలయాల్లో స్వామివార్లకు బ్రాహ్మణుల వేదమంత్రోచ్ఛారణల మధ్య పంచోపచార పూజలు శాస్త్రోక్తంగా నిర్వర్తించారు. ఉత్సవమూర్తులకు పట్టువస్త్రాలు, విశేష పుష్పాలతో అలంకరించి ఏకాంతంగా విశేష అర్చనలు జరిపారు. ?సనాతన సంప్రదాయాన్ని అనుసరించి అనుబంధాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి క్షేత్రంలో ప్రదోష కాల పూజలు వైభవంగా నిర్వహించారు. ఆకట్టుకున్న ఉట్టి సంబరాలు పూజా కార్యక్రమాల అనంతరం నిర్వహించిన 'ఉట్టి కొట్టే' కార్యక్రమం భక్తులను విశేషంగా అలరించింది. భక్తులు తమ చిన్నారులను శ్రీకృష్ణుడు, రాధల వేషధారణలతో ఆలయానికి తీసుకువచ్చి ఉత్సవంలో భాగస్వాములను చేశారు. చిన్నారులు ఉత్సాహంగా ఉట్లను కొట్టి సందడి చేశారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# గీతాంజలి పాఠశాలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**నర్సంపేట టౌన్ సెప్టెంబరు 4**
**ప్రజాతీర్పు ప్రతినిధి**

మన దేశ సంస్కృతిని నిర్మించిన మహనీయులలో శ్రీకృష్ణ భగవానుడు ఒకడు ద్వారక నగరాన్ని సముద్రంలో రక్షణ కోసం నిర్మించి ప్రజలందరినీ ఆదరించిన మహానుభావుడు. ఆ భగవంతుని జన్మదినాన్ని పురస్కరించుకొని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిన్నారులు శ్రీకృష్ణ గోపిక అవతారాలతో పాఠశాలకు వచ్చి అందరిని ఆనంద పరవశంలో ముంచెత్తారు. ఇందులో భాగంగా నృత్య ప్రదర్శనలతో వచ్చిన అతిథులను ఆకట్టుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలు అతి పురాతనమైనవని వాటిని ఎంతో భద్రంగా పవిత్రంగా మన పూర్వీకులు కాపాడుతూ మన వరకు చేర్చారని మన వంతుగా కూడా అలనాటి సాంప్రదాయాలను పండుగలను కాపాడి మన తరువాత తరాలకు అందించడం మన బాధ్యత అని తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్ రాజేష్ మాట్లాడుతూ మనుషులలో ఉండే స్వార్థాన్ని చెడు లక్షణాలను ఏ విధంగా ఎదుర్కోవాలో వాటిని ఎలా అంతం చేయాలో చెప్పిన ధీరపురుషుడు ఆదర్శమూర్తి అయినవాడు శ్రీకృష్ణ భగవానుడని అలాంటి వారిని




ఆదర్శంగా చేసుకుని భవిష్యత్తులో ముందుకు సాగాలని గొప్ప వారి ఆశయాలను పాటించి ముందు తరాల వారికి ఆదర్శప్రాయంగా ఉండాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాల తర్వాత ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఎంతో నియమ నిష్ఠలతో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు అందరూ కలిసికట్టుగా ఉట్టి కొట్టడానికి ప్రయత్నించి చివరికి ఉట్టి కొట్టి బహుమానం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమం ఆద్యంతం ఆనందంగా తిలకించారు

# 1000 రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసింది

- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్
- ఎన్నికల ముందు హామీల వర్షం... అధికారంలోకి వచ్చిన తర్వాత మాటల మాయాజాలం
- మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్
- రైతు సదస్సు, వంటావార్పు కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డ బీఆర్ఎస్ నాయకులు




**హుస్నాబాద్ సెప్టెంబర్ 04 రవీందర్ ప్రజా తీర్పు**

ఎన్నికల సమయంలో 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలన పూర్తి చేసుకుంటున్నా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల విశ్వాసాన్ని వమ్ము చేసిందని బీఆర్ఎస్ నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, రైతు వ్యతిరేక వైఖరిని ఎండగట్టేందుకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం హుస్నాబాద్ మండలం పందిల్ల స్టేజి వద్ద రైతు సదస్సు, వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు రైతులపై ప్రేమ ఒలకబోసిన కాంగ్రెస్ నాయకులు, అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను పూర్తిగా విస్మరించారని విమర్శించారు. హామీలు అమలు చేయకుండా రోజుకో మాట చెబుతూ ప్రజలను మభ్యపెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. రైతుబంధు, రైతుభరోసా, రుణమాఫీ, పంటలకు మద్దతు ధర, సాగునీరు, ఉచిత విద్యుత్, ఎరువులు, విత్తనాలు వంటి అంశాల్లో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి రావచ్చు, కానీ ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా పాలన సాగించలేరు అని బోయినపల్లి వినోద్ కుమార్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గ్రామగ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రభుత్వాన్ని నిలదీస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ మాట్లాడుతూ.. మహిళలకు నెలకు రూ.2,500, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో పాటు తులం బంగారం, కేసీఆర్ కిట్, విద్యార్థినులకు స్కూటీలు వంటి హామీలను ఏమి చేశారో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు హామీల వర్షం, అధికారంలోకి వచ్చిన తర్వాత మాటల మాయాజాలం. ఇదేనా కాంగ్రెస్ ప్రజాపాలన? అని ప్రశ్నించారు. రైతుల విషయంలోనూ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతుంటే రుణమాఫీ, రైతుభరోసా, సాగునీరు, ఎరువులు, విత్తనాల విషయంలో స్పష్టత లేకుండా ప్రభుత్వం రైతులను అయోమయానికి గురిచేస్తోందని మండిపడ్డారు. గౌరవెల్లి ప్రాజెక్టు దాదాపు 99 శాతం పనులు పూర్తయినప్పటికీ, మిగిలిన పనులను పూర్తి చేసి రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని సతీష్ కుమార్ ఆరోపించారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతు సంక్షేమం అంటే సభల్లో ప్రసంగాలు చేయడం కాదు.. రైతు పొలానికి నీరు, పంటకు ధర, రైతు చేతికి పెట్టుబడి అందించడం. రైతు కష్టాన్ని అర్థం చేసుకోని ప్రభుత్వం ఎంతకాలం అధికారంలో ఉన్నా ప్రజల ఆగ్రహం నుంచి తప్పించుకోలేదు అని సతీష్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే బీఆర్ఎస్, ప్రజల తరఫున మరింత ఉధృతంగా ఉద్యమాలు చేపడుతుందని నాయకులు హెచ్చరించారు. రైతులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, విద్యార్థులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని స్పష్టం చేశారు.

ఇది కేవలం వంటావార్పు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల నిరసనకు నాంది, ఇది రైతుల సమరభేరి అన్నారు. హామీలు అమలు చేసే వరకు, రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదు అని వొడితల సతీష్ కుమార్ తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ టౌన్‌తో పాటు ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, సైదాపూర్, చిగురుమామిడి, కోహెడ, అక్కన్నపేట, హుస్నాబాద్ మండలాలకు చెందిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నినాదాలు చేశారు.



## సెమీస్‌లో సాత్విక్ జోడీ

షెన్‌జెన్: చైనా మాస్టర్స్‌లో భారత బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్-చిరాగ్ సెమీస్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్స్‌లో 21-13, 16-21, 21-18తో కిమ్ అస్ట్రప్-ఆండర్స్ రస్ముసెన్ (డెన్మార్క్)పై గెలిచింది. పురుషుల సింగిల్స్‌లో కిడాంబి శ్రీకాంత్ పోరాటం క్వార్టర్స్‌లోనే ముగిసింది తను 16-21, 16-21తో హాంకాంగ్‌కు చెందిన లీ చియాక్ చేతిలో ఓడాడు. దాంతో టోర్నీలో భారత్ నుంచి సాత్విక్ జోడీనే మిగిలింది.



## భారత్‌తో జపాన్ టీ20

ఢిల్లీ: రాబోయే ఆసియా క్రీడల కంటే ముందే ఆతిథ్య దేశం జపాన్.. భారత క్రికెట్ జట్టుతో చరిత్రాత్మకత టీ20 మ్యాచ్ ఆడనుంది. భారత్, జపాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మొదలై 75 ఏండ్లైన సందర్భాన్ని పురస్కరించుకుని ఇరుదేశాలు ఈ నెల 22న ఏకైక టీ20 మ్యాచ్ ఆడనున్నాయి. ఈ మేరకు రెండు దేశాల క్రికెట్ బోర్డులు సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించాయి. ఐసీసీ శాశ్వత సభ్యత్వం కల్గిన ఒక జట్టుతో మ్యాచ్ ఆడనుండటం జపాన్‌కు ఇదే మొదటిసారి కావడం విశేషం.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రజా పాలన

– అభివృద్ధి బాటలో హుస్నాబాద్

**హుస్నాబాద్, సెప్టెంబర్ 04 రవీందర్ ప్రజా తీర్పు**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనకు వెయ్యి రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేశ్‌కుమార్‌గౌడ్ పిలుపు మేరకు హుస్నాబాద్ పట్టణ, మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మల్లెచెట్టు చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు కాంగ్రెస్ శ్రేణులు జెండాలు చేతబూని ర్యాలీగా సాగారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలుతో పాటు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి, రూ.500కే గ్యాస్ సిలిండర్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతోందని నాయకులు తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, యువత, బలహీనవర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వి.వెంకటరమణ మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పాలన అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నరాజు మాట్లాడుతూ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ చొరవతో హుస్నాబాద్ నియోజకవర్గంలో విద్య, ఉపాధి రంగాలకు ప్రాధాన్యం లభిస్తోందన్నారు. కోహెడలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, హుస్నాబాద్‌లో ఇంజినీరింగ్ కళాశాల, ఐటీసీ సెంటర్ల మంజూరి తో పాటు భవన నిర్మాణ పనులు, అక్కన్నపేటలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి మాట్లాడుతూ హుస్నాబాద్ పట్టణ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందన్నారు. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి, 250 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ మాట్లాడుతూ గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల భూసేకరణకు నిధులు విడుదల చేయడం రైతులకు మేలు చేసే నిర్ణయమన్నారు. భూసేకరణ పూర్తయి పనులు వేగవంతమైతే సాగునీటి ప్రయోజనాలు మరింత విస్తరిస్తాయని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కేడం లింగమూర్తి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో రాష్ట్రం అప్పుల భారంలోకి వెళ్లిందని విమర్శించారు. గజ్వేల్, సిద్దిపేట ప్రాంతాలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి హుస్నాబాద్‌ను నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో నియోజకవర్గంలో వివిధ రంగాల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బంక చందు, మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్ విండో, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## అలరించిన రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలల స్వాగతోత్సవ వేడుకలు



**కోరుట్ల సెప్టెంబర్ 04 (ప్రజాతీర్పు)**

స్థానిక పీబీ గార్డెన్‌లో రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలల ఆధ్వర్యంలో 'నివోరా--2026' స్వాగతోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఫైనల్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులు కలిసి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులు జీవితంలో స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని, దానిని సాధించే దిశగా క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులు, కళాశాల, సమాజం గర్వపడేలా రాణించాలని ఆకాంక్షించారు. స్వాగతోత్సవంలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలను సందడిగా మార్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు గాడిపెల్లి హరిప్రియ, అంజయ్య గౌడ్, కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ ఎం.ఏ. భారీ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్వేత, రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బెజ్జారపు ప్రవీణ్ కుమార్, అధ్యాపక బృందం, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## చింతల్ తానా గ్రామంలో రంగరంగ వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

స్థంభం ఎక్కి ఉట్టి కొట్టిన యువకులు

**(నారుకట్ల మధు ప్రజాతీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా) సెప్టెంబర్ 4**

చింతల్ తానా గ్రామంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తి శ్రద్ధల నడుమ రంగరంగ వైభవంగా నిర్వహించారు. చింతల్ తానా గ్రామంలో ఆధ్వర్యంలో నిర్వహించిన , ఉట్టి కొట్టే పోటీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా యువకులు అత్యంత ఉత్సాహంగా స్థంభం ఎక్కి ఉట్టిని కొట్టేందుకు పోటీపడ్డారు. ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి యువకులను ఉత్సాహపరిచారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నిర్వాహకులు నగదు బహుమతులు (ప్రైజ్ మనీ) అందజేశారు. శ్రీకృష్ణుని నామస్మరణలు, భక్తి గీతాల మధ్య జరిగిన ఈ వేడుకలు చింతల్ దాన గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గడ్డి మల్లేశం, కాలువ వెంకటేష్, గొట్ల కుమార్, గొట్ల మహేష్, గోట్ల రమేశ్, గడ్డి ప్రశాంత్, భూపతి విష్ణు, కాలువ వెంకటేష్, కాలువ గణేష్ మెడకోకుల ప్రమోద్ దుర్గాని గంగరాజు సభ్యులు కార్యక్రమ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించగా, స్థానిక యువకులు, భక్తులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణాష్టమి వేడుకలను విజయవంతం చేశారు.



## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కు వ్యతిరేకంగా శామీర్ పేట్ మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన

**(మొక్క ఉపేందర్, ప్రజాతీర్పు హైదరాబాద్) సెప్టెంబర్, 4:**

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కు వ్యతిరేకంగా శామీర్ పేట్ మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 22ఏ పేరుతో ప్రజల భూములకు సంకెళ్లు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా యూరియా కొరత, రైతు సంక్షేమానికి తూట్లు పొందుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో 22ఏ కు వ్యతిరేకంగా శామీర్ పేట్ మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. 22ఏ ను రద్దు చేయాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి, మూడు చింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి, మాజీ ఎంపీపీ ఎల్లుభాయి, మాజీ జెడ్పీటీసీ అనిత, తూంకుంట మున్సిపల్ మాజీ చైర్మన్ రాజేశ్వర్ రావు, బిఆర్ఎస్ పార్టీ మండలం మున్సిపాలిటీ ల అధ్యక్షులు మల్లేష్ గౌడ్, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ ముదిరాజ్, నాయకులు జహంగీర్, శ్రీనివాస్ రెడ్డి, కేతమ్మ, కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020